Regd No. M. 1118,

విడిప్రతి 2 అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW — 317033 — SUNDAY EDITION

Vol, 34, ANDHRA PATRIKA, MADRAS, 21ST MARCH 1948 No. 327

ఐక్యరాజ్యసమితి నిర్ణయం:

అమెరికా తిరస్కృతి

పాలస్తీనా విభజనను విరమించాలని హెచ్చరిక

అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో ఆస్టిన్ సరికొత్త ప్రతిపాదన

లేక్‌సక్సెస్, మార్చి 19: పాలస్తీనా విభజన పథకాన్ని అమెరికా ప్రభుత్వం త్రోసి రాజన్నది. పాలస్తీనా విభజనకు ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసంఘం ప్రతిపాదించిన సూచనలకు తాము లోగడ తెలిపిన సమ్మతిని ఉపసంహరించుకుంటున్నట్లు ఐక్యరాజ్యసమితి అమెరికా ప్రతినిధివర్గం నేటిరాత్రి అసందిగ్ధంగా ప్రకటించింది. పాలస్తీనా కంతటికీ ఒకవిధమైన ప్రాజాపత్యప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలనే కొత్త సూచనను అమెరికా ప్రతినిధివర్గం నేడు ప్రతిపాదించినది.

పాలస్తీనా ప్రతిష్టంభనా పరిష్కారానికి అగ్రరాజ్య చతుష్టయ సమావేశాలు జరుగుతూ ఉన్నవి. నేటిరాత్రి జరిగిన సమావేశంలో అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆస్టిన్ పైవిధంగా ప్రకటించారు. భద్రతామండలి అమెరికా ప్రతిపాదనమును ఆమోదించేవరకుంలో పాలస్తీనా సమస్యను తిరిగి మొదట్నుంచీ విచారించేందుకు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరుగవలసి ఉంటుంది.

మే 15 వ తేదీన పాలస్తీనాపై బ్రిటిష్ ప్రాతినిధ్యం అంతమైపోతుంది. ... పాలస్తీనా ... విషయము ... స్వీకరించకపోయినట్లయితే ... పాలస్తీనా ప్రాజాపత్య విధానంపై జరిగిన చర్చకు ... స్పష్టంచేశారు.

"అమెరికా ప్రతిపాదించిన ప్రాజాపత్య ... అగ్రరాజ్య సమావేశము ... ఆస్టిన్ ఈ విధంగా ఉద్ఘాటించారు:

"ప్రస్తుత పరిస్థితులలో విభజనను శాంతియుతంగా అమలుపరచడం దుస్సాధ్యం ... ప్రాజాపత్య దేశము, పాలస్తీనా ... ఉన్నత అధిష్ఠానవర్గం కూడా స్పష్టం చేసెను."

భద్రతామండలి అనుసరించవలసిన విధానాన్ని ఆస్టిన్ ఈ విధముగా వివరించాడు:

(5-వ పేజీ చూడుడు)

జెకోస్లోవేకియాలో కొత్త విదేశమంత్రి

కమ్యూనిస్టు ప్రముఖుని నియామకం

ప్రాగ్, మార్చి 19: డా॥ జాన్‌మసరిక్ స్థానే జెకోస్లోవేకియా విదేశాంగమంత్రిగా డా॥ వ్లాడిమిర్ క్లెమింటిస్‌ను నియమించారు. క్లెమింటిస్ కమ్యూనిస్టు ప్రముఖుడు. ఇదివరలో ఇతడు జెక్ ఉపప్రధానిగా పనిచేసివున్నాడు.

ప్రభుత్వాజ్ఞాపన

ప్రాగ్, మార్చి 18: జెకోస్లావెకియా కమ్యూనిస్టు ప్రభుత్వం దేశంలోవున్న ధనిక కుటుంబాలవారి ఆస్తిపాస్తుల విచారణ జరపవలసిందని ఆజ్ఞాపించింది. ఇప్పటికీ దేశంలో 10 వేలమంది లక్షాధికార్లు వున్నట్లు తెలుస్తున్నది. 10 లక్షల క్రౌనుల ఆస్తికలవారు 5000 మంది, 20 లక్షలు పైబడిన క్రౌనుల ధనంగలవారు 3 వేలమందీ, 20 లక్షల క్రౌనులు గలవారు 2 వేలమందీ దేశంలో వున్నారట ...

పాల్‌రాబ్సన్‌కు ఉపాధ్యక్షస్థానం

వాలెస్ నీగ్రో అనుచరుల కోరిక

వాషింగ్టన్, మార్చి 18: ప్రముఖ నీగ్రో గాయకుడు పాల్‌రాబ్సన్‌ను అమెరికా ఉపాధ్యక్షపదవికి ... హెన్రీ వాలెస్ ... ఇందుకు కారణం. (ఏ. పి. ఎస్.)

సంస్థాన ప్రజామండలి స్థాయీ సంఘసభ

న్యూఢిల్లీ, మార్చి 19: అఖిల భారత సంస్థాన ప్రజామండలి స్థాయీ సంఘ సమావేశం ... జరుగుతుంది. ...

ఆఫ్ఘనిస్థానులో భారత రాయబారి

న్యూఢిల్లీ, మార్చి 19: ... ఆఫ్ఘనిస్థానులో భారత రాయబారిగా ...

ఇండియాయూనియన్‌పై ముస్లింలీగ్ కుట్ర

బీహారులో కాగితాలు దొరికినట్లు సిన్హా ప్రకటన

పాట్నా, మార్చి 19: బీహారు ఆర్థికమంత్రి అనుగ్రహనారాయణ సిన్హాగారు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ రాంచీ జిల్లా ముస్లింలీగ్ అధ్యక్షుని ఇంటిలో ఇండియా యూనియన్‌పై కుట్రకు సంబంధించిన ఆక్షేపణీయమైన కాగితాలు ముఖ్యమైనవి కొన్ని దొరికినమాట నిజమేననీ, ప్రభుత్వం వీటి విచారణ జరుపుతున్నదనీ తెలియజేశారు.

ఢిల్లీలో 77 మంది ఆర్. ఎస్. ఎస్. ల విడుదల

న్యూఢిల్లీ, మార్చి 19: న్యూఢిల్లీ అధికారులు ఇప్పటివరకు 77 మంది రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులను, ఆసంఘంతో తమ సంబంధాలు తెగతెంపులు చేసుకొంటామని హామీ ఇచ్చినమీదట కారాగారాలనుంచి విడుదల చేశారు. యు. ప్రె.

బొంబాయిలో 20 వేల మంది మిల్లు కార్మికుల సమ్మె

బొంబాయి, మార్చి 19: నగరంలో 11 నేత మిల్లులకు చెందిన 20000 మంది కార్మికులు 1947 సంవత్సరపు బోనసు ఇవ్వనందుకు నిరసన సూచకంగా ఈ రోజు సమ్మె చేశారు. వీరి బోనస్ డిమాండు విషయమై బొంబాయి హైకోర్టు ఆవరణంలో పారిశ్రామిక న్యాయస్థానం ఈ రోజు విచారణ ప్రారంభించింది. హైకోర్టు ముఖద్వారంవద్ద సాయుధ పోలీసుభటులను కాపలా పెట్టారు. కొంతమంది సమ్మెదార్లు మిల్లులపై రాళ్లు రువ్విరి.

"ఉభయ విమర్శలు చేసే ప్రతికూల పక్షంగా తయారు కావాలి"

సోషలిస్టులు కాంగ్రెసుతో సంబంధాలు తెంపుకోవలెనని నాసిక్ సభలో త్రికందాసు ఉద్బోధ

నాసిక్, మార్చి 19. "దేశ శ్రేయస్సుకు హానికరమనిపించే విధానాలను జంకుగొంకు లేకుండ విమర్శించే ప్రతిపక్షముగా తయారయ్యేందుకు గాను, సోషలిస్టుపార్టీ కాంగ్రెసుతో తమ సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవాలి. ఇలాంటి ప్రతిపక్షం ఏర్పడడమే యీనాడు దేశానికి ఎక్కువ అవసరంగా ఉన్నది. సోషలిస్టుపార్టీ కాంగ్రెసులో కలిసి ఉండడంవల్ల దేశానికి యేమైనా సేవ చేయడానికి బదులు అపచారం చేయడమే సంభవిస్తుంది". అని ఆహ్వానసంఘాధ్యక్షుడు పురుషోత్తమదాసు త్రికందాసు, యీ సాయంత్రం ఇక్కడ అఖిలభారత సోషలిస్టుపార్టీ షష్టవార్షిక మహాసభలో ఉపన్యసిస్తూ భారతసోషలిస్టుపార్టీకి సిఫార్సు చేశారు.

"నా సలహా పరిస్థితినిబట్టిచూస్తే సోషలిస్టులు కాంగ్రెస్ నుండి విడిపోవడమే ఉత్తమమైనదిగా తోచుచున్నదని, యే విధమైన ద్వేషభావం లేకుండా సోషలిస్టులు కాంగ్రెసునుండి విడిపోవాలని త్రికందాస్ సలహాయిచ్చాడు.

"మనం కాంగ్రెసునుండి వేరైనప్పటికి కాంగ్రెసుకు, మనకు కొన్ని ఆదర్శాలలో సామ్యం ఉండవచ్చు; మనము కాంగ్రెసు, కలసి సర్వసామాన్యమైన కొన్ని సమస్యల విషయంలో ఏకీభవించి పనిచేయవచ్చు. ... కాంగ్రెసుతో మనం ... యేకీభవించినప్పుడు మనం యేకీభవించి ... కాంగ్రెసుతో మనం పోరాడవలసి వస్తుంది" అన్నారు.

... మహాసభ జరిగినప్పటినుంచి ... "సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య యుత రిపబ్లిక్" అనే గమ్యస్థానాన్ని భారతదేశానికి చేకూర్చుగలిగే నమ్మకం తనకు లేదని త్రికందాస్ అన్నాడు. సంస్థానాలయెడ సర్దార్ పటేల్ అవలంబిస్తున్న విధానాన్ని త్రికందాస్ నిశితంగా విమర్శించాడు. కాని నెహ్రూ విదేశాంగ రాజనీతిని ప్రశంసించాడు.

రాజ్యాంగ మహాసభ

"ప్రజాప్రతినిధులు రాజ్యాంగ మహాసభ ... ప్రత్యేకం కల్పింపబడిన హక్కుల విషయాన్ని విమర్శిస్తూ పురుషోత్తమదాస్ త్రికందాస్ యిలా అన్నాడు.

(4-వ పేజీ చూడుడు)

మార్షల్ పథకం

కమ్యూనిస్టుఅనుకూల దేశాలకు సహాయం లేదు

బెర్కిలే (కాలిఫోర్నియా), మార్చి 19: అమెరికా విదేశాంగమంత్రి మార్షల్ ఈ వేళ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ, యూరపియన్ దేశాల్లో ఏదయినా కమ్యూనిస్టులను గెలిపిస్తే దానికి మార్షల్ పథకం సహాయం చేయడని విస్పష్టంగా ప్రకటించాడు.

'యుద్ధం కమ్ముకొని వస్తున్నది'

సి. రాజగోపాలాచారిగారి స్నాతకోపన్యాసం

కలకత్తా, మార్చి 20: కలకత్తా విశ్వవిద్యాలయ చాన్సెలరు సి. రాజగోపాలాచారిగారు నేడు కలకత్తా పట్టప్రదాన సభలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

తిరిగి యుద్ధమేఘాలు లోకాన్ని అతివేగంగా ఆవరించుకొని వచ్చుచున్నట్లు కానాడు కన్పించుచున్నవి. యుద్ధానికి కారణం అత్యాశాపరులే, యినియు శాంతి ... ఇటువంటి సిద్ధాంతములు ఇదివరకు చాలా విన్నాము. ప్రపంచ రాజ్యాలన్నీ ఒక సమాఖ్యగా ఏర్పడితే ప్రపంచంలో ధర్మము నాలుగు పాదములవిూద నడువగలదనియు లోకానికి శాంతి కలుగుననియు అంతర్జాతీయ తంత్రజ్ఞులు వాసించుచున్నారు. ఆట్టి సర్వరాజ్య సమాఖ్య ఏర్పాటుకాకపోతే శాంతికలుగదు ... భిన్నరాజ్యాల కూటములు మాత్రము ఏర్పడి ఒక వర్గముతో సమాన బలముకలిగి యుండే వర్గము ఉండవలెనని పోటీచేయుచున్నవి. ఎదిరిమాటం బలవత్తరమగుచున్నదనే భయంపుట్టి వెంటనే యుద్ధసన్నాహాలు చేయుచున్నారు. ఇట్టి యుద్ధసన్నాహములే లోకానికి మరొక సంగ్రామమును తెచ్చిపెట్టుటకు సిద్ధముగానున్నది. ... అమెరికా ... రష్యాకు ... అమెరికాకు బోధపరచవలె నాడును కావాలి. ఉభయులకు విశ్వాసపాత్రుడైన వాడు కావలెను.

ఈ సమయంలో భారతదేశము పాకిస్థాను ... చేతులుకలిపితే యీ సంగ్రామంలో చిక్కుకోనకుండా ఉభయులకు సార్థకమగును. లేకపోతే ఈ మహాసంగ్రామంలో మనముకూడా తగుల్కొనగలము.

ప్రధాన కార్యదర్శుల సభ

ఇండియాలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సభ ఢిల్లీలో మార్చి 3 తేదీన జరుగును. దశాబ్దప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 30 తేదీన ... ఏప్రిలు 1 తిరిగివత్తురు.

ఇండియా, పాకిస్థాన్ సంయుక్త రక్షణ సంఘం రద్దు

ప్రతినెలా ఉభయప్రధానుల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 19: ఇండియా పాకిస్థాన్ సంయుక్త రక్షణసంఘం ఈ వేళ కడపటిసారిగా ప్రభుత్వభవనంలో సమావేశమై, ఇక ఈసంఘాన్ని రద్దుచేయవలసినదని నిర్ణయించినది. లోగడనిర్ణయాన్ననుసరించి ఈసంఘం ఏప్రిల్ 1-వ తేదీతో అంతం అవుతుంది. ఈ వేళ సమావేశంలో ఏప్రిల్ 1-వ తేదీ తరువాత దీని ఉంచవలసిన ఆగత్యం లేదని నిర్ణయించారు. కాని యీ సంయుక్తరక్షణ సంఘ కార్యనిర్వాహకవర్గం మాత్రం "అంతరధిని వేశ రక్షణ కార్యదర్శుల సంఘం" అనే పేరుతో వ్యవహరిస్తూ, ఇండియా పాకిస్థానులోని మిలిటరీస్టోర్సును నిర్ణీతప్రాంతాలకు మార్పించటం, మొదలైన వాటినిలా కార్యక్రమాలను పూర్తిచేసే వరకూ పనిచేస్తుంది.

ఇకనుంచీ దాదాపు ప్రతినెలా, అంతా అవసరమైనప్పుడూ, ఉభయ అధినివేశాల ప్రధానులూ సమావేశమై అధినివేశ రక్షణ కార్యదర్శులసంఘం సూచించిన రక్షణ సంబంధమైన సమస్యలను గురించీ, రెండు దేశాలకూ సంబంధించిన ఇతరసమస్యలను గురించీ, సంప్రతించాలనీ కూడా సమావేశంలో నిర్ణయించబడ్డది. సమావేశానికి ఈ క్రింది వారు హాజరయినారు.

లార్డ్ మౌంట్‌బాటన్ (అధ్యక్షుడు); పండిత నెహ్రూ; లియాకతాలీఖాన్; సర్దార్ బల్దేవ్ సింగ్; సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్టార్ (పాకిస్థాన్ రవాణాశాఖ మంత్రి); హెచ్. ఎం. పటేల్ (ఇండియా రక్షణశాఖ కార్యదర్శి); కల్నల్ ఇస్కందర్ మీర్జా (పాకిస్థాన్ రక్షణశాఖా కార్యదర్శి); జనరల్ బుచర్ (ఇండియా సర్వసేనాని); జనరల్ గ్రేసీ (పాకిస్థాన్ సర్వసేనాని); ఎ. కె. చాందా (ఇండియా సైన్యానికి ఆర్థిక సలహాదారు); ముంతాజ్ మీర్జా (పాకిస్థాన్ సైన్యానికి సహాయఆర్థిక సలహాదారు)

ఢిల్లీలో ప్రధాన న్యాయమూర్తుల సమావేశం

హైదరాబాదు, మార్చి 19: ఇండియాలోని న్యాయస్థానాల ప్రధాన న్యాయమూర్తులందరూ మార్చి 26 27-వ తేదీలలో సమావేశమై భారతదేశ నూతన రాజ్యాంగం ముసాయిదాను పరిశీలిస్తారని తెలుస్తున్నది (యు. ప్రె.)

గాంధినిధికి ప్రధాని నెహ్రూ విరాళం

లక్షరూపాయలకు గొండల్ మహారాజా చెక్కు

న్యూఢిల్లీ, మార్చి 19: భారతప్రధాని నెహ్రూ గాంధి జాతీయ స్మారకనిధికి విరాళంగా రు. 2500 లకు ఒక చెక్కును డా॥ రాజేంద్రప్రసాద్ గారికి పంపించాడు. గొండాల్ సంస్థానాధీశుడు ఇదేనిధికి ఒక లక్షరూపాయల విరాళం ఇచ్చాడు. లక్ష రూపాయల ఒక చెక్కు ఆచార్య కృపలానీగారిపేర ఈరోజు వచ్చింది.

కృపలానీ పర్యటనం

స్మారకనిధి విరాళాలు ప్రోగుచేసే నిమిత్తం ఆచార్య కృపలానీగారు త్వరలో వివిధ రాష్ట్రాలలో పర్యటనంచేయ బోతున్నట్లు తెలుస్తున్నది. కృపలానీగారు నిధి జాతీయ స్మారకనిధి కార్యదర్శి. ప్రస్తుతం నిధి కేంద్రకార్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో నిమగ్నులై వున్నారు. యు. ప్రె.

కమ్యూనిజంపట్ల స్కాండినేవియన్ దేశాల ప్రాతికూల్యం

స్టాక్‌హోల్మ్, మార్చి 19: అమెరికాలో నిర్బంధసైనిక శిక్షణను ప్రవేశపెట్టవలసిన తరుణం వచ్చినదంటూ ట్రూమన్ చేసిన ప్రసంగాన్నీ, పశ్చిమ యూరపు రాజ్యాల ఒడంబడికనూ, ఫిన్లాండుపై రష్యా తీసుకువస్తున్న వత్తిడినీ, చర్చించిన మీదట, నార్వే స్వీడన్, డెన్మార్కుల ప్రధానులు కమ్యూనిజాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు. స్టాక్‌హోల్మ్ (స్వీడన్)లో జరిగిన ఒక పెద్దసోషల్ డెమోక్రాట్ సమావేశంలో ఉపన్యసిస్తూ, వారు కమ్యూనిస్టులను విమర్శించారు.

స్వీడన్ ప్రధాని టెగ్ ఎర్లాండర్ ఈ విధంగా మాట్లాడాడు:

"మాదేశం ప్రజల స్వాతంత్ర్యాన్ని బలపరచుతుందా, ప్రజాస్వామిక పద్ధతులలో కమ్యూనిజంతో పోరాడుతుంది. మేము ప్రపంచ శాంతి, స్వాతంత్ర్యాలను రక్షించటంలో మా కర్తవ్యాన్ని నెరవేర్చటానికి సిద్ధమేకాని, అప్పుడే ప్రపంచ ప్రజలు సామరస్యంగా ఉండటానికి వీలు లేకుండా పోయినదని అనుకోవటంలేదు. అందుచేత మా స్కాండినేవియన్ దేశాల సన్నిహిత బాంధవ్యాలు కలుగకుండ ఎవ్వరూ భయపడ నవసరం లేదు."

—నార్వే ప్రధాని ఐనార్ గెర్‌హార్డ్సెన్

(5-వ పేజీ చూడుడు)

నిజాం సంస్థాన పరిస్థితులు

ప్రధానితో సహకరింప మజ్లీల నిరాకరణ

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, మార్చి 18; ఆంధ్ర ప్రభుత్వము యీ క్రింది ప్రకటన చేసెను.

"హైదరాబాద్‌లోని రాజకీయ ప్రతిష్టంభన పరిష్కరించుటకు అనుసరింపదగు విధానములని కొన్ని పత్రికలలో కొన్ని వార్తలు ప్రచురింపబడినవి. ఈ వార్తలు ఒక ప్రభుత్వ అధికారవ్యక్తి చెప్పినట్లు ప్రకటింపబడినవి. ఈ వార్తలు నిరాధారమైనవనీ ప్రభుత్వ దృక్పథమును సూచించుట లేదనీ ప్రభుత్వం తెలియజేయుచున్నది."

బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనే ప్రభుత్వోద్దేశ్యమనియూ, అందుకొరకు, రెండు ముఖ్యములకు శాసనసభలోను, మంత్రివర్గములోను, సమాన ప్రాతినిధ్య మిచ్చుచు మొదటగా కార్యక్రమము ప్రారంభించుటకు ప్రభుత్వోద్దేశమనియూ, ఒక ప్రభుత్వోద్యోగి చెప్పినట్లు కొన్ని పత్రికలలో ప్రకటింపబడినది. ప్రభుత్వము సమాన ప్రాతినిధ్యము మీదనుండి బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించు ఉద్దేశ్యములో లేదని ప్రభుత్వము పై ప్రకటనలో స్పష్టపరుచుచున్నది. నిజాం ప్రధాని ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షునితో చాలసార్లు సంప్రదింపులు జరిపెను. సంస్థానములో, సమాన ప్రాతినిధ్యము మీద, బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనను, రజ్వీ నిరాకరించెనని రాజకీయవర్గాలు భావించుచుండిరి. నిజాం ప్రధాని జరుపనున్న రౌండ్ టేబిల్ సమావేశమునందు జరుగదగు విషయములు అభిప్రాయపడుచుండిరి. రౌండ్ టేబిల్ సమావేశానికి మజ్లీలు సుముఖులుగా లేరని తెలిసినతర్వాత యీ విషయంపై సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారి అభిప్రాయమును తెలిసికొనినవారా అన్న ప్రశ్న ప్రభుత్వ సమర్థనీయమే, ఇత్తేహాదుల్ ముస్లిమీన్ కార్యకర్తలు రాజ్యాంగ విషయములను గురించి చర్చించుటకు గాను సమావేశమగుచుండుటచే, బయటపడలేదు. సంస్థానములోని రాజకీయపక్షములను ప్రధానపరచి, సక్రమమైన ఒక ప్రభుత్వమును ఏర్పాటు చేయవలెనని నిజాం ప్రధాని ప్రయత్నించుచుండెను. నిజాం ప్రధాని పాకిస్తాన్ ప్రభుత్వ ఆహ్వానమును నిరాకరించింది. స్వార్థ త్యాగముతో ప్రధానిపదవి అంగీకరించెను. ఢిల్లీలోని హైదరాబాద్ ఏజెంటు జనరల్ నవాబ్ జైన్ యార్ జంగ్ బహదూర్ గారి రాకకు కారణము తెలియలేదని విషయజ్ఞులు భావించుచుండిరి.

లాయిక్ అలీ యింకనూ ప్రధాని పదవిని నిర్వహించుచున్నా ఆయన యెంతకాలము ఆ పదవిలో వుండగలరో ఒక నిశ్చితమైన నిర్ణయమునకు రాజకీయవర్గములలో భావించుచుండిరి. ఇండియా ప్రభుత్వముతో సంప్రదింపులు జరుపు మిత్ర. హైదరాబాద్ రాయబారి యగుటకు ఢిల్లీకి వెళ్లరని కూడ పుకారు గానున్నది. ప్రస్తుత ప్రభుత్వము రద్దు చేయబడి, సంస్థానములో శాంతిభద్రతలను నెలకొల్పగల ప్రభుత్వము ఏర్పాటవచ్చునని పుకారుగానున్నది. ఈ పుకారులకు తగిన ఆధారములులేవు. కాని పరిపాలనలో కొన్ని మార్పులు జరుగవచ్చునని తెలియుచున్నది.

కమ్యూనిష్టుల అరెస్టు

కృష్ణాజిల్లా మునగాల ప్రాంతంలో 69 మంది కమ్యూనిస్టులు కృష్ణాజిల్లా పోలీసులు గ్రామస్తుల సహాయంతో అరెస్టు చేసినారని యిక్కడకు వచ్చిన వార్తలనుబట్టి తెలియుచున్నది. వీరిలో కొందరు హైదరాబాద్ సంస్థాన కమ్యూనిస్టులు కూడ కలరు. యీ నియన్ గ్రామములోను, సరిహద్దు గ్రామములలోను యిటీవల జరిగిన అనేక దోపిడీలకు, వీరే కారకులని తెలియుచున్నది. జిల్లాలో యిటీవల జరిగిన భయానక సంఘటనల తర్వాత జిల్లాపోలీసులు కమ్యూనిస్టులను ఓకంట కనిపెట్టుచునే యుండిరి.

మైసూరు ప్రధాని రాక

మైసూరు ప్రభుత్వ ప్రధానమంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు ఢిల్లీనుండి బెంగుళూరుకు విమానంలో వెళ్ళుచు, శ్రీ కె. యం. మున్షీగారిని దర్శించుటకు యిక్కడకు వచ్చిరి. శ్రీ రెడ్డిగారితో మైసూరు శాసనసభ నాయకుడు హనుమంతయ్య, మైసూరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వి. వి. ఆచార్య, ఆర్థికశాఖోద్యోగి బి. ఎన్. ఆర్. రావు, హరిజనసేవకసంఘ కార్యదర్శి స్వామి విశ్వనాథ్ గార్లు కూడకలరు.

నిజాంలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు

హైదరాబాద్, మార్చి 18. నైజాం ప్రభుత్వం నియమించిన జీతాల నిర్ణయ సంఘంవారి సిఫారసు ననుసరించి, ప్రభుత్వ ఉద్యోగుల జీతములను అధికం చేయుటకు నిశ్చయించనైనది. అధిక జీతాలవల్ల ఏటాడికి 873 లక్షల రూపాయల ఉద్యోగులకు కాగా 100 కి 40 వంతులవచ్చిన ప్రస్తుత జీతాలు అధికం చేస్తారట.

నిజాం ప్రజల వలస

బెజవాడ, మార్చి 17: హైదరాబాద్ సంస్థానమునుండి యూనియన్ ప్రాంతమునకు వలస వెళ్లుచున్న ప్రజలసంఖ్య నానాటికి పెరుగుచున్నదని సంస్థాన కాంగ్రెస్ ప్రచారకశాఖవారు తెలియజేసిరి. గత వారరోజులలో సుమారు 50 వేలమంది ప్రజలు యూనియన్ గ్రామాలకు వలస వెళ్లినట్లు తెలియజేసిరి.

బర్మా పారిశ్రామిక రాయబార వర్గం రాక

హైదరాబాద్, మార్చి 18: బర్మా పారిశ్రామిక రాయబార వర్గమువారు, బర్మా అభివృద్ధి ప్లానింగు బోర్డు అధ్యక్షుడు యు మ్యాగారి నాయకత్వమున, బొంబాయినుండి నేడు యిక్కడకు వచ్చిరి. వీరికి హకీంపేట విమానాశ్రయం వద్ద ఫజల్ నూర్ ఖాన్, శ్రీ ఎం టి రాఘవస్వాగతమిచ్చిరి. ఇక్కడ వీరు 5 రోజులుండి సంస్థానములోని పారిశ్రామిక కేంద్రములను దర్శించెదరు. వీరు యింతవరకు ఢిల్లీ, కలకత్తా, లక్నో, బొంబాయిలను దర్శించిరి. వీరు యిక్కడనుండి బెంగుళూరు, తిరువేంద్ర, పాదగామములను దర్శించెదరు.

శ్రీ కె. ఎం. మున్షీగారు

హైదరాబాదులోని ఇండియా ఏజెంటు జనరల్ శ్రీ కె. ఎం. మున్షీ గారు రేపు ఉదయం కలకత్తా వెళ్లుదురు. అక్కడ వీరు యీ నెల 20 వ తేదీన జరుగు కలకత్తా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవములో ఉపన్యసించెదరు.

గత వారమునుండి యిక్కడ వున్న ఇండియాలోని ఆస్ట్రేలియా హైకమీషనరు సర్ ఇవాన్ మాకే నేడు ఢిల్లీకి వెళ్లెను.

కాశింరజ్వీకి నిజాం నిమ్న జాతినాయకుని జవాబు

హైదరాబాద్, మార్చి 17: నిమ్న జాతులు, లింగాయతులు, క్రైస్తవులు మొదలైనవారికి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని కోరటం లేదని, బ్రాహ్మణులు మొదలైన అగ్రవర్ణాలవారు మాత్రమే నని ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు కాశింరజ్వీ, నిమ్నజాతి నాయకుల ప్రచారాన్ని ఖండిస్తూ, సంస్థాన నిమ్నజాతి ఫెడరేషన్ ప్రెసిడెంట్ గారు ఈ క్రింది ప్రకటన చేసినారు:

"హరిజనులు, ఆదివాసులు, నిమ్నజాతులు, క్రైస్తవులు అని విడదీసి ఆ ప్రజలలో భేదభావం కలిగించాలని చూస్తున్నారు. ఇత్తేహాదుల్ అధ్యక్షుడు రజ్వీ చేస్తున్న ప్రచారంలో నిజం అణుమాత్రమూ లేదు. సామాన్య ప్రజలు రజాకార్లు, కమ్యూనిస్టుల అత్యాచారాల మధ్య నలిగిపోతున్నారు. కాశింరజ్వీ ఉద్దేశంలో ప్రభుత్వం అంటే ఏమిటో తెలుసుకోవటం కూడా కష్టమైపోయినది. వెంటనే ప్రజలంతా సర్వరం బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించాలని కోరుతున్నారు."

మాంక్టన్

నిజాం ప్రభుత్వ న్యాయసలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ మార్చి 27 తేదీన ఇక్కడికి వస్తాడనీ, ఏప్రిల్ మధ్యవరకూ ఇండియాలో వుంటాడనీ తెలుస్తున్నది.

వరంగల్‌లో ఏప్రిల్ మొదటివారం నుంచీ కొత్త రేడియోస్టేషన్ ప్రారంభమవుతుందని తెలుస్తున్నది. హైద్రాబాద్ రేడియోవారు రేపటినుంచీ రాత్రి 8-10 లకు తమిళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. (స్వ. వి.)

విద్యార్థుల అరెస్టు

హైదరాబాద్, మార్చి 20: నగరములోని గౌలిగుడా ప్రాంతములో సత్యాగ్రహము చేయుచున్న మూగ్గురు విద్యార్థులను పోలీసులు కస్టడీలోకి తీసుకొనిరి.

ఉద్యోగుల రాజీనామాలు

వరంగల్లుజిల్లా ఖమ్మంమెట్టులో, నిజాంప్రభుత్వ కాయిదీశాఖలో పనిచేస్తూవున్న అవ్వా లక్ష్మీనారాయణగారు, స్టేటు కాంగ్రెసు ఆదేశానుసారం నిజాం ప్రభుత్వ దమననీతిపట్ల నిరసన తెలుపుతూ తమ వుద్యోగానికి రాజీనామా నిచ్చారు. మానకోటతాలూకా కంబకొండ, సేంద్ర, మాధాపురం, మొదలగు గ్రామాలకు చెందిన ఆరుగురు గ్రామోద్యోగులు నిజాంప్రభుత్వ దమననీతిపట్ల నిరసన తెలుపుతూ, స్టేటు కాంగ్రెసు ఉద్యమాన్ని బలపరుస్తూ తమ వుద్యోగాలకు రాజీనామా లిచ్చారు.

మద్రాసు రాష్ట్రన్యాయస్థానం

న్యాయమూర్తుల నియామకం

ఢిల్లీ, మార్చి 19: మద్రాసు హైకోర్టులో న్యా॥ సుబ్బరాయ అయ్యరుగారు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా యాహ్యాలీ గారు పర్మనెంటు న్యాయమూర్తిగా నియమింపబడిరి.

న్యా॥ బెల్ మరు కు పాటిల్‌గారు సెలవుతీసికొన్నందున తాత్కాలిక న్యాయమూర్తిగా పనిచేయుచున్న పత్తి పాటి సత్యనారాయణరావు గారు పర్మనెంటు న్యాయమూర్తిగా నియమింపబడిరి.

న్యాయమూర్తి హాలుద్దీను గారు తూర్పు బెంగాలు హైకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడినందున ఆడిషనల్ జడ్జిగా వున్న సి. గోవిందమీనన్ గారు పర్మనెంటు జడ్జీగా నియమింపబడిరి.

న్యా॥ పి. లక్ష్మణరావుగారు విరమించుకొన్నందున వారిస్థానే కోకా సుబ్బారావుగారు (అడ్వొకేటు) పర్మనెంటు జడ్జీగా నియమింపబడిరి.

న్యా॥ చంద్రశేఖర అయ్యరుగారు విరమించుకొన్నందున వారిస్థానే యస్. పంచాపకేశశాస్త్రి గారు పర్మనెంటు జడ్జీగా నియమింపబడిరి.

పై జెప్పిన న్యాయమూర్తులను నియమించుచు ఇండియా గవర్నరుజనరలు ఉత్తరువును జారీచేసెను.

మద్యనిషేధచట్టసవరణ

రాష్ట్రకౌన్సిల్ ఆమోదం

మదరాసు, మార్చి 20: మదరాసు కౌన్సిలు సమావేశమునందు నిన్న అధ్యక్షులు బి. రామకృష్ణంరాజుగారు, ఉపాధ్యక్షులు కె. వెంకటస్వామి నాయుడుగారు హాజరులేనందున అధ్యక్షుల కోటిలో నొకరగు సి. ఎస్. ముత్తురంగ ముదలియార్ అధ్యక్షత వహించిరి. ప్రశ్నోత్తరాలయనంతరం ప్రతిపక్షనాయకుడగు డా॥ పి. కె. జానుగారు, మాయవరంలో బాలికా పాఠశాల ఎత్తివేయుట గూర్చి అడ్జర్న్‌మెంటు ప్రతిపాదన గావింప సూచించిరి. ఆ విషయం తమకు నోటీసు లేనందున అంగీకరింపజాలనని సభానాయకుడు డా॥ రాజన్ గారనిరి. కౌన్సిలు అధ్యక్షునకు నోటీసు యిచ్చినచాలు ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం తాను నోటీసు యివ్వక్కరలేదని డా॥ జానుగారనిరి. లాభదాయకంగా లేని పాఠశాలలను మూసివేయుటగూర్చి విచారించిన సంఘం యొక్క నివేదిక ప్రభుత్వంవారి విచారణయందున్నది కాని, యింకా పాఠశాలలు మూసివేయు ఉత్తరువు లేమీ జారీచేయలేదని విద్యామంత్రిగారు తెలిపిరి. పాఠశాలల మూసివేయుట, మూసివేతగూర్చి ప్రభుత్వ చర్య విమర్శ సభా కార్యక్రమం ఆపి కోరుట క్రమవిరుద్ధమని మంత్రి మాధవమీనన్‌గారనిరి. అధ్యక్షులాక్షేపణ నంగీకరించి దాని నిరాకరించిరి. కొంతకాలం చర్చ జరిగినను డా॥ జానుగారి కోర్కెను అధ్యక్షులంగీకరింపలేదు.

ఆర్థికమంత్రి బి. గోపాలరెడ్డిగారు సప్లిమెంటరీ డిమాండులను ప్రవేశపెట్టిరి. అవి యింకా సెలక్టు కమిటీసభలు ఉపిషిలో, మొదుకొలో జరుపుట అంగీకరించబడెను.

మద్యనిషేధ శాఖమంత్రి డా॥ రాజన్‌గారు, మద్యనిషేధ చట్టం సవరణబిల్లు ప్రవేశపెట్టుచు, మద్యం రవాణా రైలుమీదనేగాక రోడ్డుపైగూడ కొన్నిచోట్ల జరుగుటయును; సైన్యాలకు యిదివరకు నిషేధప్రాంతాల మద్యం సాగుటకు అనుమతించుచును, పెర్మిటు వారికి విక్రయించుటకు నిషేధప్రాంతాల కొన్ని దుకాణాలు సరకు నిల్వయుంచుటకు అవకాశమిచ్చుచు చట్టం సవరింపబడినదని చెప్పిరి. రెండు సంవత్సరాలలోగా ఇండియా ప్రభుత్వంవారు సంపూర్ణ మద్యనిషేధం అవలంబించ గలరనియు మంత్రిగారు చెప్పిరి.

డా॥ జానుగారు చట్టము సరిచూచు, ప్రభుత్వంవారు 10 సం॥ క్రిందట నిర్ణయించిన మద్యనిషేధ విధానం పూర్తిగా అమలు జరుపాలి, అందు కొన్ని మినహాయింపు లుండరాదనియూ, సైనికులు యిదివరకే నిషేధంవున్న ప్రాంతాలలో గూడ త్రాగుచున్నారని మంత్రిగారే అంగీకరించుచున్నారు. అనగా న్యాయవిరుద్ధముగు చర్యను 2 సం॥ల నుండి జరుగనిచ్చుచు దాన్నిపుడు న్యాయబద్ధమొనరించుటకు యీ చట్టం చేయుట సబబుకాదనిరి.

అబ్దుల్ లతీఫ్ ఫరూకీగారు, మద్యనిషేధం పూర్తిగ అనుసరించాలికాని, యిట్టి సవరణ లుండరాదనిరి. మంత్రిగారు చర్చకు బదులుచెప్పుచు డా॥ జానుగారు పూర్తిగ ప్రతికూలపక్ష నాయకుని లక్షణముగ ఎదిరించిరిగాని, యీ చట్టాన్ని ప్రతిషేధం లేదనియూ, సైనికులు ఇంకనూ ప్రభుత్వశాఖకు లకుట చేసను, యితరులు మన అధికారులు చేసను వారికి సౌకర్యాల్లోసంగుట మర్యాదయనిరి. డా॥ జానుగారు సంకుచిత దృష్టిగల న్యాయవాదివలె వాదించిరనిరి.

మే 5 న వరకు ఈ కేసు వాయిదా వేయబడెను. యిరువురి సవాలు కోర్టు చర్యలు కొరకు ఈ నిబంధనలను మార్చి 23 తేదీ 2-30 గం. జరుగును. (Partially legible: పి వరకు న్యాయవాది వృత్తిపట్ల గారు తూర్పుగా ... చర్యలు కోర్టుకు దంగా సుంకాలనియూ, తిరుగుపాటు లేకపోవాలనియు యిక సాంకేతికంగా జరుగరాదని కోరుచున్నానియూ చెప్పిరి. ... ప్రభుత్వపక్షంగా మంత్రిగారు బదులుచెప్పుచు తాను లాయరు వృత్తికి చెందినవాడనుటచేత, తిరిగి ఆ వృత్తికే పోవలసి యుండుటచేత అట్టి నిషేధం తగదనిరి. చట్టము కౌన్సిలువారిచే అంగీకరించబడెను. సభ తిరిగి 23 వ తేదీ 2-30 గం. జరుగును.)

ప్రకటన

కాళహస్తిలో మా ఆంధ్రదినపత్రిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ సి. రంగయ్య నాయుడుగారి స్థానే శ్రీ పి. సుబ్బారాయ పిళ్లేగారిని 3-3-48 నుండి మా ఏజంటుగా నియమించడమైనది.

పొన్నేరి, గుమ్మిడిపూండి లలో మా ఆంధ్రపత్రిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ టి. యమ్. శ్రీనివాసన్ గారిని 17-3-48 నుండి మా ఏజంటుగా నియమించడమైనది.

మేనేజరు.

ఆంధ్ర రాజ్యాంగరచనా సంఘం అధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ సలహా

ముసాయిదాలోని రాష్ట్రల జాబితాలో ప్రత్యేకం పేర్కొనకపోవడానికి కారణాల వివరణ

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

బొంబాయి, మార్చి 17: ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి భారత ప్రధానమంత్రి, పండిత జవహర్లాలు నెహ్రూగారు విశాఖపట్నములో చేసిన ప్రకటనను బొంబాయి పత్రికలు గంభీరముగా ప్రకటించినవి.

ఆ కొద్ది సంవత్సరములనుండి భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతమునకు ప్రతికూలముగా నుండిన "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక కూడ ఆ సిద్ధాంతమును సూక్ష్మముగా అంగీకారమును చూపినది. ఆ పత్రిక ఈ విధముగా వ్రాసినది: "తమిళనాడు, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతీయ కాంగ్రెసు సంఘములు, తమ తమ రాష్ట్రీయ పరిపాలన నిర్ణయమునకై ఏకీభావమును పొంది స్వదేశములలో స్వప్రతినిధి సంఘములను నియమించ నిశ్చయించుకొనినవి. రాజకీయముగా అరంభమైనకొలది సమాలోచనల సందర్భమున ఈ విధముగా సరిహద్దుల తగాదాలు సంక్లిష్టమైన ఆర్థిక అడ్డంకులు కాగలవు.

"భారత రాజ్యాంగ విధానమును తయారు చేయువారికి కొన్ని భారమును రాజకీయములో కలిగిన విధానము తగ్గించగలదు. మీదు మిక్కిలి, ఆరంభదశ నుండియే ఆ రాష్ట్రముల అర్హతను పర్యాలోచన చేయవలెను."

నిరంతరము రాజకీయవేత్తలు, ఈ విలేఖరుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారితో మాటలాడుచుండ, ముసాయిదా భాషాప్రయుక్త రాష్ట్రముల కమిటీ నివేదించినదియూ, రాజ్యాంగ నిర్ణయ సంఘముగూడ అంగీకరించెనదియూ, కర్ణాటకులకు ఆంధ్ర రాష్ట్రము ఏర్పడుటకు ముందు నాగపూరు కాంగ్రెసు చేసిన తీర్మానమును, పెద్దలు ఆంధ్ర రాష్ట్రమును ప్రత్యేకము పరిగణించవలెనని ప్రధానమంత్రిగారు ఆదేశించినదియూ, ఈ విషయమున పెద్దలు సంప్రదించి ఆంధ్రరాష్ట్రము ముసాయిదాలో పేర్కొనబడకపోవుటకు కారణమును చెప్పిరి.

బొంబాయియందు కాంగ్రెసు మంత్రివర్గ మేర్పడి సుమారు రెండు సంవత్సరములు గడచినను, ఆహారము, బసలు, మనశ్శాంతి, మున్నగు వానియందు అనుకొనినంత మార్పు ఏర్పడలేదని పలువురి అభిప్రాయము.

రాష్ట్రము మొత్తముమీద ఈ రెండు సంవత్సరాలలోను చేయవలసినంతగా నిర్వహించలేదని, ఆహారపదార్థముల కొరతయు, చిన్న పట్టణములలోను, గ్రామములలోను చాలినట్లు దొరకు లేదని, కోర్టులలో విచారణ లేకనే వారములు, మాసములు కొలది పలువురు జైళ్లలో నుంచబడుచున్నారని, ఇండ్లు, ఇతరస్థిర, చరాస్తి ధ్వంసము జరుగుచుండినను పోలీసువారు ఏమి చేయజాలరని అనేకులు భావించుచున్నారు.

మద్రాసు ప్రధానమంత్రి రామస్వామి రెడ్డి వలెనే బొంబాయి ప్రధానమంత్రి బాలాసాహేబు ఖేరుగారు గాంధీ మహాత్ముని యెడ అపరిమితమైన గౌరవభక్తులు గలవారు. రెడ్డిగారివలె ఖేరుగారు కూడ భాగ్యవంతులు కారు. ఎక్కువ జీతము కలిగిన వారై యుండరు, తమ విద్యాశాఖ వ్యవహారములను నిర్వహించుటయందు ఎక్కువ శ్రద్ధ చూపుచున్నారు. ఆధిక్యములు, విచారణలు హెచ్చినవి కాని నిర్వహణ బాధ్యత చాల తగ్గినది.

హోంశాఖ, రెవిన్యూశాఖ, రెండును భారమైనవి. శ్రీ మొరార్జీ దేశాయిగారు నిర్వహించుటవల్ల వారికి కార్యభారము అధికముగనుండును. దేశాయిగారును నిర్మలమైన గాంధీవాదియే. వారివద్దకు ఏ కాగితములు వెళ్లినను, ఉత్తరువులను వెంటనే కాదని చెప్పుదురు. కాని హోంశాఖ పరిపాలనలో చాల కాలము నుండి వచ్చిన గాంధీ మహాత్ముని నిర్యాణానంతరము జిల్లాలలోను, బొంబాయి, పూనా నగరములలోను కొంత కాలము హిందువులపై ఏ విచారణ లేకుండా నిర్బంధించబడిరి. ఫిబ్రవరి 20వ తారీఖు ఆర్ ఎస్ ఎస్ సంఘ సభ్యులను రాజకీయ సాంఘిక వ్యవహారముల కార్యకర్తలను హిందువులను పట్టుకొనిరి.

కాని బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మహమ్మదు చాగ్లా గారు, ఈ పోలీసు ఉత్తరువులను కొన్ని క్రమము లేనివని, స్వాతంత్ర్య విరోధకమైనవని, హేబియస్ కార్పస్ అర్జీలమీద తీర్పుచెప్పి వారిని వెంటనే విడుదలచేయించిరి. పోలీసు కమిషనరు యొక్క, డిప్యూటి కమిషనర్ల అధికారమును హద్దులవరకు పైకోర్టు తీర్పు పాలించుటయేగాక, ప్రజలకు కొంత సంతోషము కలిగించినది.

మద్రాసు రాష్ట్రములో మంత్రివర్గములో మార్పులు జరుగనున్న వార్తలు బొంబాయి రాష్ట్రీయులకు విషాదము కలిగించుటకు బదులు కొంత సంతోషము కలిగించినవి.

ఆసియాఖండ బరువు ఎత్తు పోటీలు

ఆంధ్రుల అగ్రస్థానం

కలకత్తా, మార్చి 16: ఆసియాఖండ బరువు ఎత్తు పోటీల 24వ వార్షిక పందెములు నిన్న ఇచ్చట జరిగినవి. ఈ పోటీలలో ఆంధ్ర ప్రాంతమునుంచి వచ్చిన దండు మూడి రాజగోపాలరావు, ఎ. పాండు రంగ ప్రథమ స్థానము పొందిరి.

ఈ సంవత్సరము జూలై నెలలో ఇంగ్లండులో జరుగనున్న అంతర్జాతీయ పోటీలలో భారతదేశము తరపున పాల్గొనుటకు వీరిని పంపెదరని తెలియుచున్నది.

(ఎ. పి.)

మద్రాసేశ్వర స్వామి పశు ప్రదర్శనం

రాయదుర్గం, మార్చి 15: వుడకూరు మద్రాసేశ్వర స్వామి జాతర సందర్భమున పశుప్రదర్శనము వైభవముగా జరిగెను. అనంతపురం, సేలం, మైసూరు ప్రాంతముల నుండి సుమారు 800 పశువులు ప్రదర్శనములో పాల్గొనెను. ఉత్తమమైన పశువులకు డిప్యూటీ కలెక్టరు శ్రీ వై. పిచ్చిరెడ్డి బహుమతులను పంచిపెట్టిరి. మడకశిర తాలూకా నుండి వచ్చిన పశువులకే ఎక్కువ బహుమతులు వచ్చెను.

స్వ. వి.

ఇప్పటి రాజ్యాంగమును అనుసరించే రాష్ట్రం ఏర్పడాలి

[శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు]

ఇపుడు రాజ్యాంగ విధానపు ముసాయిదా బయటపడినది. నూతన రాజ్యాంగ చట్టముయొక్క 1-3 నెంబర్ల ఆర్టికల్సు మొదటి షెడ్యూలుయొక్క ప్రథమ భాగాన్ని, ముసాయిదాను తయారుచేసిన కమిటీయొక్క అధ్యక్షులున్న ఇండియన్ యూనియన్ గవర్నమెంటు లా మెంబరున్న అయిన డా॥ అంబేద్కరుగారు నూతన రాజ్యాంగచట్టము ముసాయిదాను సమర్పిస్తూ గత 21వ ఫిబ్రవరి తేదీన ప్రజాపరిషత్తు అధ్యక్షులైన శ్రీ బాబురాజేంద్రప్రసాదుగారికి వ్రాసిన ఉత్తరములోని 20వ పేరాను, రాజ్యాంగ చట్టముయొక్క 312 నెంబరు ఆర్టికల్ నున్నూ జాగ్రత్తగా పరిశీలించినమీదట షెడ్యూలులోని స్టేట్సులో ఆంధ్రరాష్ట్రము ఎందుకు పేర్కొనలేదో, యెందుకు క్రిందనొక మరాను వ్రాయవలసి వచ్చిందో స్పష్టముగా అర్థమైంది. ఈ నూతన రాజ్యాంగ చట్టముయొక్క నిర్మాణపద్ధతిలో ఆక్రమము చేయుట పరిశీలించదగినది. రాజ్యాంగ చట్టముయొక్క మొదటి ఆర్టికల్ ప్రకారం ఇండియా అనగా స్టేట్ల (రాష్ట్రముల) యొక్క యూనియన్ అనిన్ని, స్టేట్లు అనగా మొదటి షెడ్యూలులోని 1-2-3 భాగములలో క్రమముగా ఉదహరించబడిన స్టేట్లు అనిన్ని చెప్పబడినది. మొదటి షెడ్యూలుయొక్క మొదటి భాగములో నూతన రాజ్యాంగ విధాన ప్రారంభమునకు పూర్వము గవర్నర్ల రాష్ట్రములుగా యేర్పడియున్న వాటిని ఉదహరించినామని వ్రాయబడియున్నది గావున క్రమముగ గవర్నర్ల రాష్ట్రములుగా వున్న మద్రాసు, బొంబాయి, బీహారు, పశ్చిమబంగాళం, తూర్పు పంజాబు మొదలైన తొమ్మిది రాష్ట్రములు మాత్రమే అందులో పేర్కొనబడినవి. మొదటి షెడ్యూలుయొక్క రెండు, మూడు భాగములు స్వదేశ సంస్థానములకు సంబంధించినవి గావున మనకు అవసరములేదు. మన ఆంధ్ర రాష్ట్రమును చేర్చవలెనని మనము కోరినది మొదటి భాగములోనే, కాని నూతన రాజ్యాంగచట్టము ప్రజాపరిషత్తు అంగీకరించబడే లోపుగా ఆంధ్ర, తమిళ రాష్ట్రములు ప్రత్యేక గవర్నర్ల రాష్ట్రములుగా యేర్పడి, వాటి ప్రత్యేక గవర్నమెంటులు అమలులో వుండే సమస్యలు, మొదటి షెడ్యూలులో చేర్చబడుటకు వీలుండదు. ఈ సంగతిని ముసాయిదా కమిటీవారు పరాలో స్పష్టముగా వ్రాసినారు.

అంతేకాక, ఈ పనికి ఒకకమీషను అనగా సరిహద్దుల నిర్ణయ కమిటీని యేర్పాటు చేసి దాని రిపోర్టును పరిశీలించి కాని, ప్రస్తుత గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టముయొక్క 290 సెక్షనుక్రింద ప్రత్యేక గవర్నరు రాష్ట్రముగా ఆంధ్రరాష్ట్రమును నిర్మాణము చేయవలసినదిన్ని, అప్పుడు నూతనచట్టము ప్రకారము పై షెడ్యూలులో పేర్కొనబడునని, పదట ముసాయిదా కమిటీవారు ఎప్పుడూ స్పష్టముగా చెప్పి ఉదహరించబడిన 21 ఫిబ్రవరి తేదీగల డా॥ అంబేద్కరుగారు వ్రాసిన లేఖయొక్క 20వ పేరాలో యీసంగతే అతి స్పష్టముగా వ్రాయబడినది. "ఆంధ్ర రాష్ట్రముగాని, మరి యేయితర భాషాప్రయుక్త రాష్ట్రముగాని నూతన రాజ్యాంగ చట్టము ప్రజాపరిషత్తుచే మంజూరు చేయబడకపూర్వమే, దానియొక్క మొదటి షెడ్యూలులో పేర్కొనబడవలెనని ఉద్దేశ్యమే అయినచో, చిత్తుముసాయిదాను న్యాయమైన చట్టముగా చేయగలుందే, 1935 సం॥పు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టు 290 సెక్షనుక్రింద ప్రత్యేక గవర్నరు రాష్ట్రములుగా వాటి యేర్పాటు చేయుటకు అవసరమైన చర్యను వెంటనే తీసికొనవలసియున్నది." అని ఆయన వ్రాసినారు. నూతన రాజ్యాంగచట్టము మంజూరు అగులోపుగనే, 1935 సం॥పు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టము రద్దు కాబోవును. మొదటి షెడ్యూలులో ఆంధ్రరాష్ట్రము పేర్కొనబడినప్పటికిన్నీ, నూతన రాజ్యాంగచట్టము క్రింద, నూతనముగా ఎన్నికలు జరిగి, నూతన ఇండియా పార్లమెంటు నూతన రాష్ట్రము శాసనసభ యేర్పడేవరకు, ప్రస్తుతమున్న మద్రాసు ప్రభుత్వమే, మద్రాసు శాసనసభలే అమలులోనుండుననియూ, అప్పటికిగాని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్ర శాసనసభలూ ప్రత్యేకముగా ఏర్పడవలెననిన్నీ కొంతమందికి అభిప్రాయము కలదు. నాకుగూడ యిదివరకు అభిప్రాయముండెను కాని నూతన ముసాయిదా చట్టమును బాగుగా పరిశీలించిన పిదప ఆ యభిప్రాయము పొరబాటు అని స్పష్టమైనది. మొన్న విశాఖపట్నములో పండిట్ జవహర్లాల్ నెహ్రూగారిచ్చిన ఉపన్యాసమువలన, వారీ సంగతిని చూచి బోధపర్చలేదని, స్పష్టమగుచున్నది. ముసాయిదా కమిటీలోవారు గూడ డా॥ అంబేద్కరు, శ్రీ బాబు రాజేంద్రప్రసాద్ గారికి వ్రాసిన లేఖను వారి ఎరిగియుండవచ్చును. గావున వెంటనే సరిహద్దు సంఘమును నియమించుటకును, నూతన రాజ్యాంగ చట్టము మంజూరుకాకముందే, ప్రస్తుత చట్టముయొక్క 290వ సెక్షనుక్రింద ఆంధ్ర రాష్ట్రము నేర్పాటుచేసి, దానికి పూర్తిగా అమలులో పెట్టుటకును, ఆంధ్రులు, ఆంధ్ర నాయకులు, ఇండియన్ యూనియన్ గవర్నమెంటు వారిమీద వత్తిడి తేవలసియున్నది. ఇండియా యూనియన్ గవర్నమెంటువారే, గవర్నరు జనరల్ గారిచేత 290వ సెక్షను క్రింద ఆర్డరును ప్యాసు చేయించగలరు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం నిర్మాణమైన వెంటనే, ప్రత్యేక ఆంధ్ర శాసనసభ యేర్పడి అమలులోకి వస్తుంది. ప్రస్తుతమున్న మద్రాసు శాసనసభలో, ఆంధ్ర ప్రాంతమునుండి ఎన్నుకొనబడిన శాసనసభ్యులు మాత్రమే, ప్రత్యేక ఆంధ్ర శాసనసభగా యేర్పాటు చేస్తారు. వారు తమ నాయకుని ఎన్నుకొని, ప్రత్యేక ఆంధ్ర మంత్రివర్గమును యేర్పాటు చేసుకొంటారు. ఇటుల ఆంధ్రరాష్ట్రము ఏర్పడి అమలులో వుంటేనే, షెడ్యూలులో ఆంధ్రరాష్ట్రము పేర్కొనబడును. ప్రజాపరిషత్తువారు మరల సమావేశమై ఆ చట్టమును మంజూరు చేస్తారని ముసాయిదా చట్టములో సూచించబడినది. కాని ప్రజాపరిషత్తువారు జూనులోనో జూలైలోనో సమావేశమౌతారని తెలియుచున్నది. గనుక జూనులోపలనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము, ప్రత్యేక ఆంధ్ర శాసనసభ, ఆంధ్రప్రభుత్వము ఏర్పడి అమలులోనికి వచ్చియుండవలెను. నూతన రాజ్యాంగచట్టముయొక్క 312 ఆర్టికల్ ప్రకారం షెడ్యూలులో పేర్కొనబడిన వివిధ స్టేట్సు ఆ యా రాష్ట్రములలో న్యాయపుచట్టము మంజూరు కాకముందు అమలులో వున్న శాసనసభయే నూతన చట్టముక్రింద నూతన ఎన్నికలు జరిగి, నూతన శాసనసభలు యేర్పడేవరకు అమలులో వుండి తాత్కాలికముగా పనిచేయుచుండునని విస్తరించబడినది. గనుక ఆంధ్రరాష్ట్రము షెడ్యూలులో పేర్కొనబడుటకు ఆ నూతన రాష్ట్రము యొక్క ప్రత్యేక శాసనసభ ప్రభుత్వము యేర్పడుటయేగాక, అవియే నూతన ఎన్నికలు జరిగేవరకు అమలులో నుండును. వెంటనే ఆంధ్రరాష్ట్రము రాకపోతే నూతన ఎన్నికలు జరిగి, నూతన ఇండియా పార్లమెంటు యేర్పడి ఆ పార్లమెంటువల్ల చట్టపూర్వకముగా III వ ఆర్టికల్ క్రింద ఆంధ్రరాష్ట్రము నిర్మాణము చేయబడేవరకు మనకు లభించదు. అనగా 1948 జూన్ నెలలో మనకు ఆంధ్రరాష్ట్రము రాకపోతే 1950 సం॥రం జనవరిదాక రాలేదు. ఇండియా ప్రధానమంత్రిగారు చేసిన కట్టి వాగ్దానము నమ్మి ఆంధ్రులు నిద్రపోగూడదు. అశ్రద్ధ ఏమాత్రము పనికిరాదు.

బర్మా బియ్యం

మద్రాసు, మార్చి 19: 1800 టన్నుల బర్మాబియ్యంతో ఒక ఓడ, 9374 టన్నుల జొన్నతో మరొక ఓడ మద్రాసురేవులోనికి 18,19 తేదీలలో వచ్చాయి. బియ్యం కేంద్ర ప్రభుత్వపు నిల్వలకు చేర్చబడుతుంది. జొన్న మద్రాసురాష్ట్ర ప్రభుత్వమున కియ్యబడుతుంది.

ఫారం నెం. 5 రు

మద్రాసు టౌన్ ప్లానింగురూల్సులోని రూలు 34 (a) క్రింద నోటిఫికేషన్ నెం. I పబ్లికేషన్ నోటీసు.

జగన్నాయకపురం ఎక్స్టెన్షన్ టౌన్ ప్లానింగు స్కీము

1. కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ ఆఫీసు నోటీసుబోర్డుమీద 11-3-48 తేదీన క్రింది నోటిఫికేషను ప్రచురింపబడినది.

"1920 సం॥పు మద్రాసు టౌన్ ప్లానింగు ఆక్టు (1920 సం॥పు 7 వ మద్రాసు ఆక్టు) లోని 10 వ సెక్షన్ ప్రకారము యిందుమూలముగ తెలియపరచునది యేమనగా, కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ 18-11-1947 తేదిని జరిగిన సమావేశములో సెక్షను 9 లోని సబ్ సెక్షను (1) ననుసరించి ఈ దిగువ తీర్మానము (నెం. 495) ను చేసియున్నారు.

1920 సం॥పు మద్రాసు టౌన్ ప్లానింగు ఆక్టు (1920 సం॥పు 7 వ మద్రాసు ఆక్టు) లోని సెక్షన్ 9 (1) క్రింద 30 యకరములు 47027 చ॥ అడుగుల విస్తీర్ణంగల కాకినాడ టౌను, నెం. 8 వ వార్డు టి. ఎస్. నెంబర్లు 1449, 1450, 1452, 1818, 1819, 1820, 1821, 1822, 1853, 1854, 1855 లకు టౌన్ ప్లానింగు స్కీము తయారుచేయుటకు కౌన్సిలు వారు తీర్మానించుచున్నారు.

" స్థలమునకు హద్దులు:

ఉత్తరము: 8 వ వార్డులోని 25 బ్లాకు టి. ఎస్. నెం. 1447/2, 27వ బ్లాకుటి ఎస్. నెం. 1482, 1483, 1528 1529, 1530 1563, 1564 1603, 1604 1605, 1644 1645 లు; 28 వ బ్లాకు టి. ఎస్. నెం. 1798, 1816, 1815, 1814 లు.

తూర్పు: 8 వ వార్డు 30 వ బ్లాకు టి. ఎస్. నెం. 1856 రు.

దక్షిణము: 8 వ వార్డు 29 బ్లాకు టి. ఎస్. నెం. 1823; 26 వ బ్లాకు టి. ఎస్. నెం 1451 రు.

పడమర: 8 వ వార్డు 26 వ నెంబరు బ్లాకు టి. ఎస్. నెం 1448 రు.

స్కీములో చేర్చబడిన ఏరియాయొక్క ప్లాను (1 వ నెంబరు మ్యాప్పు) మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు వేళలలో చూచుటకు ఉంచబడినది.

మునిసిపల్ ఆఫీసు, కాకినాడ, 11-3-48. | (సం.) ఎస్. అంకన్న, కమిషనరు.

2. 1920 సం॥రపు మద్రాసు టౌన్ ప్లానింగు ఆక్టులోని సెక్షను 17 ననుసరించి, మునిసిపల్ కౌన్సిలుకు గాని బాధ్యతగల అధికారులకు గాని దరఖాస్తు చేసి వారి అనుమతి పొందితేనే తప్ప స్కీములో చేర్చబడిన భూమిలో గల స్థలములో ఎవరూ గూడా ఏ గృహముగా కట్టగూడదు. అందులో రాళ్లుగాని పని చేయగూడదు. కట్టడములు గాని తీసివేయగూడదు. కంట్రాక్టు గ్రహించగూడదు.

3. 1920 సం॥పు మద్రాసు టౌన్ ప్లానింగు ఆక్టులోని 23-వ సెక్షను ప్రకారం టౌను ప్లానింగు స్కీమువల్ల ఏ ఆస్తి విలువ యైనా పెరిగినను లేక పెరుగనున్న ఆ ఆస్తి స్వంతదారు లేదా పాలుపడి బెటర్మెంటు కంట్రిబ్యూషను (14-వ సెక్షను క్రింద ఆ స్కీమును ప్రభుత్వంవారు ఆమోదించినట్లు గెజిటులో ప్రకటనయొక్క ప్రచురణానంతరం) స్కీములో నిర్ణయింపబడు యీ పేరాగ్రాఫు రేటు ననుసరించి సంవత్సరములో జూలై నెల మొదటి వారములోపల మునిసిపల్ కౌన్సిలుకు అధికారముకలదు. 25-వ సెక్షనులోని సబ్ సెక్షన్ (1) క్రింద, అట్టి బెటర్మెంటు కంట్రిబ్యూషను సదరు స్థలంమీద ప్రభుత్వం గారి కివ్వ లసిన ల్యాండు రెవిన్యూ యేదైనా యున్నచో, సదరు రెవిన్యూకు లోబడి ఆస్తిమీద మొదటిఛార్జిగా యుండును. సదరు కంట్రిబ్యూషను సంవత్సరమునకు నిర్ణయింపబడు మొత్తములో సగము చొప్పున అర్థ సంవత్సరపు వాయిదాలమీద చెల్లించవలెను.

4. మద్రాసు టౌను ప్లానింగు రూల్సు 66-వ రూలు క్రింద—

(1) ఏ స్థలమునకైనను బెటర్మెంటు కంట్రిబ్యూషను చెల్లించవలసిన ఏ వ్యక్తియొక్క టైటిల్ ట్రాన్స్ఫరు చేయబడినను అట్లు ట్రాన్స్ఫరుచేసిన వ్యక్తియు, ఎవరిపేర ట్రాన్స్ఫరు చేయబడినదో ఆ వ్యక్తియు, అట్టి ట్రాన్స్ఫరుపత్రము వ్రాసుకున్న, లేక రిజస్టరు అయినచో రిజస్టరు కాబడిన తేదీ ట్రాన్స్ఫరు వ్రాసికొనకుండ ట్రాన్స్ఫరు జరిగి 3 నెలలలోగా మునిసిపాలిటీయొక్క ఎగ్జిక్యూటివు అధికారికి అట్టి ట్రాన్స్ఫరు విషయమును నోటీసు పూర్వకముగా తెలుపవలయును.

(2) పైన చెప్పబడిన మాదిరి కంట్రిబ్యూషను చెల్లించవలసిన వ్యక్తి చనిపోయిన యెడల ఆ టైటిల్ వారసునిగాగాని ఇతరత్రా గాని ఎవరికి సంక్రమించుచున్నదో వారు అట్టి ట్రాన్స్ఫర్ విషయమై మొదటివాడు చనిపోయిన ఒక సంవత్సర కాలములోపల మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివు అధికారికి లిఖితపూర్వకమైన నోటీసివ్వవలెను.

(3) ఆ విధముగ యివ్వబడు నోటీసు పత్రము మునిసిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారి వారికి కోరబడు ఫారములో నుండవలెను. టైటిల్ సంక్రమించిన లేదా ట్రాన్స్ఫరు పొందినవ్యక్తి మునిసిపాలిటి అధికారి కోరినచో, టైటిల్ ట్రాన్స్ఫరు అయినట్లు ఋజువుపరచే పత్రములను చూపించుటకు బద్ధుడై యుండవలెను.

(4) మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివు అధికారికి పై చెప్పి విధముగా నోటీసివ్వకుండా, టైటిల్ ట్రాన్స్ఫరు చేసే ప్రతివ్యక్తి అట్టి ఉపేక్షవల్ల సంభవించే ఇతర ఫలితములకు లోనగుటతోబాటు, ట్రాన్స్ఫరు చేయబడిన స్థలమునకు విధించబడిన బెటర్మెంటు కంట్రిబ్యూషను అట్టి నోటీసిచ్చువరకుగాని మునిసిపల్ రిజస్టరులో ట్రాన్స్ఫరు నమోదగు వరకుగాని చెల్లించుటకుగూడా బాధ్యుడగుచున్నాడు. అయితే,

(a) పై చెప్పబడిన కంట్రిబ్యూషను చెల్లించుటకు ట్రాన్స్ఫరు పొందిన వ్యక్తి యొక్క బాధ్యతను,

(b) 25 వ సెక్షను (1) సెక్షను క్రింద కౌన్సిలుయొక్క మొదటి క్లెయిమును, ఏ విధముగానున్నా పై రూలు భంగపరుపబడాలను.

మునిసిపల్ ఆఫీసు కాకినాడ 12-3-1948. | (సం) ఎస్. అంకన్న, మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివు అధికారి.


సహకార సంఘముల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

రాజమండ్రి సహకార శిక్షణాలయము, రాజమహేంద్రవరమునందు సొసైటీ, పాల ప్లయి, స్టోర్సు, మొదలగు పరపతేతర సహకారసంఘముల సిబ్బందికి యీ సంఘములలో వుద్యోగముల నపేక్షించు యితరులకు రెండు తరగతులుగా ప్రత్యేక శిక్షణ యివ్వబడును. మొదటి తరగతి 1-4-48 నుంచి 15-5-48 వరకు, రెండవది 16-5-48 నుంచి 30-6-48 వరకు జరుగును. అభ్యర్థులు అధమము మూడవఫారము వరకు చదివియుండవలెను. పరీక్షలు జరిపి సర్టిఫికెట్లు యివ్వబడును. హాస్టల్ వసతి సదుపాయములు కలవు. అభ్యర్థులు వారి కులము, వయస్సు, విద్యార్హతలు, అనుభవములతో దరఖాస్తులను వారి జిల్లా సహకారసంఘముల డిప్యూటీ రిజిస్ట్రారువారి ద్వారా, మొదటి తరగతికి 25-3-48 లోగా, రెండవ తరగతికి 10-5-48 లోగా పంపవలెను.

సూపరింటెండెంటు.

మరియొక లింకు

నాగపూర్ - హైదరాబాద్ (దక్కన్) బెంగుళూరు - మద్రాసు.



హైదరాబాదు, బెంగుళూరు మీదుగా నాగపూరునుండి మద్రాసుకు ప్రవేశపెట్టిన ఇండియన్ ఓవర్సీస్ ఎయిర్ లైన్సువారి నూతనమార్గమునకు, హైదరాబాదులో ఏజంటు జనరల్, గౌ॥ శ్రీ కే. ఎం. మున్షీగారు హైదరాబాదులో ప్రారంభోత్సవము జరిపిన సందర్భమున తీయబడిన ఛాయాచిత్రము. మధ్య శ్రీ కే. ఎం. మున్షీ, వారి తరువాత ఇండియన్ ఓవర్సీస్ ఎయిర్ లైన్సు లిమిటెడ్ చేర్మన్ శ్రీ జే. ఎం. అఘానీగారు కలరు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ ఫాల్గున శు॥ ఏకాదశి
1948 సం॥ మార్చి 21 ఆదివారం
ఆ॥ ఏకాదశి రా 9-38 పుష్యమి ప 4 29 వర్జ్యం
రా 4-0 ల 5-27 వ
శు॥ ద్వాదశి మార్చి 22 సోమవారం
సో॥ ద్వాదశి సా 6 25 ఆశ్లేష 2.8 వ వర్జ్యం
రా 12-47 ల 2-18 వ

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ ఫాల్గున శు॥ ఏకాదశి
ఆదివారము

రవాణా కంట్రోలు

వివిధవస్తువుల రవాణాకు సౌకర్యములు కలిగించుటలో ముందు వెనుకల నిర్ణయించుటకు గాను కేంద్రశాసనసభ గత సంవత్సరము చేసిన రైల్వే సరుకు రవాణా శాసనమును మరొక సంవత్సరము వరకు అమలునందు ఉంచవలసినదని కోరుచు రైల్వే రవాణా శాఖామంత్రి డా॥ జాన్ మత్తాయ్‌గారు మొన్న అధివేశ శాసనసభయందు ప్రతిపాదించిన బిల్లు ప్రస్తుత క్లిష్టపరిస్థితులయందు అత్యంతావశ్యకమనుటకు సందేహము లేదు. గత ఫిబ్రవరి మాసమున రైల్వే బడ్జట్‌ను ప్రతిపాదించుచు సరుకుల రవాణా, విడుదల విషయములలో రైల్వేలు అనుభవింపవలసిన ఇబ్బందులను సాకల్యముగ వివరించి, రైల్వే రవాణా విషయమున ఏ వస్తువులకు ప్రాధాన్యమివ్వవలెనను విషయమును నిర్ణయించు అధికారము మరికొంతకాలము ప్రభుత్వమునకు ఉండుటవసరమని సూచించిరి. అత్యవసరమైన పదార్థముల రవాణాకు వాగన్లు కొన్ని, కొన్నిసందర్భములలో వెంటనే లభింపక పోవుటయు, కొన్ని, కొన్ని పారిశ్రామిక కేంద్రములవద్ద మాసముల తరబడి సరకు నిల్వయుండుటను సరుకును దిగుబడి చేయుటకును వాగన్లు ఏ విధముగ ఉండి పోవుచున్నది తెలిపి ఇట్టి దుర్వినియోగమును నివారించుటకేగాక, అవసరమైన సరకుల రవాణాకు వాగన్లులభించునట్లు చేయుటకు ప్రభుత్వము వాగన్లు నష్టమయినే గాక సరుకు ఎటునుండి ఎటు రవాణా కావలసియున్నది నిర్ణయింపవలసియుండునని వెల్లడించిరి. ఇప్పటి ప్రాంతీయ రైల్వే రవాణా కంట్రోలర్సుకు సలహా నిచ్చుచుండుటకు వివిధ వ్యాపారముల ప్రతినిధులతో కూడిన సలహా సంఘముల నేర్పాటుచేయదలచినట్లు డాక్టర్ మత్తాయ్‌గారు తెలిపిరి.

ఈ ధోరణము ... సలహా సంఘములవలన అంత ప్రయోజనము ఉండుట లేదు. ఈ సలహాసంఘముల సూచనలను ప్రాంతీయ కంట్రోలరు అంగీకరింపవలెనను నిబంధన ఏదియు లేదు. ఈ సంఘముల నిర్ణయములే అంత్యనిర్ణయములుగ పరిగణింపబడవలెను. కేవలము సలహాసంఘములుగాక ట్రిబ్యూనల్సువలె వ్యవహరింపవలెను శ్రీ అనంతశయనం అయ్యంగారి సూచనను రవాణా శాఖామంత్రి నిరాకరించిరి. ఈ సలహాసంఘములు లేవిధముగ పనిచేయునది గమనించి అవసరమైన ఉత్తరోత్తర మార్పులు చేయుదమని మాత్రము వాగ్దానమిచ్చిరి. వ్యవహారములు సమర్థముగ జరుగుట కిట్టి సలహాసంఘము లెంతవరకు తోడ్పడగలవను విషయము సందేహాస్పదమైనది. ఇట్టి సంఘములవల్ల అసలు కార్యక్రమమునకే ప్రతిబంధకము లేర్పడవచ్చును. అధికారులు ప్రజావసరములను, దేశక్షేమమును గుర్తెరిగి వ్యవహరించినచో వ్యవహారములు సక్రమముగ జరుగగలవుగాని, సలహాసంఘముల నియామకమువలనగాని, పరిపాలనాశాఖలలో అనధికారులకు ప్రమేయము కల్పించుటవలనగాని జరుగదు. అధికారుల దృక్పథము ధోరణి మారుట అత్యంత అవసరము.

ఇంక సలహాసంఘములందు ప్రాతినిధ్యము విషయమున శ్రీ అనంతశయనం గారి సూచనను రైల్వేమంత్రి గమనింపవలసియుండును. ఇటీవల రాయలసీమ జిల్లాలందు, బెల్లము, మామిడిపండ్లు, వేరుశనగ ఎగుమతికి సకాలమున వాగన్లు సప్లయి కానందున, నష్టము అయిన వాగన్లు ఉత్పత్తిదారులకు గాక, వ్యాపార ప్రముఖులకు సప్లయి అయినందున రైతుల సరుకు చెడిపోవుటయు ఇతరత్ర ఉన్నధరలకు తక్కువధకు తమ సరుకును విడుదల చేయవలసివచ్చుటయు సంభవించినది. ఇట్టి ఇబ్బందులను తొలగించుటకు వ్యాపారసంస్థల ప్రతినిధులతోపాటు, ఉత్పత్తిదారుల ప్రతినిధులకు కూడ ఈ సలహాసంఘములందు ప్రాతినిధ్యముండుట అవసరము.

రవాణా ముందు వెనుకలను నిర్ణయించుటలో నేమి, ఒక ప్రాంతమునుండి మరొక ప్రాంతమునకు వాగన్లను పంపు విషయములో నేమి ఈ సలహాసంఘములకు ఆయాప్రాంతముల అవసరములు తెలిసి యుండవలెను. ఒక ప్రాంతమందలి సరుకును మరొక ప్రాంతమునకు తీసుకొని పోవు నిమిత్తము ఖాళీవాగన్లను పంపునప్పుడు ఆ ప్రాంతమునకు యితర ప్రాంతములనుండి దిగుమతి కావలసిన సరుకు లేవియో విచారించి ఆ వాగనులలో పంపుటవలన కొంతవరకు ఇబ్బందులు తొలగగలవు.

ఆహార పదార్థముల కంట్రోలును తొలగించినందువలన ఈ పదార్థముల రవాణా విషయమున రైల్వేలు ఎక్కువ బాధ్యతతో దేశమందలి వివిధప్రాంతముల అవసరముల గ్రహించి వ్యవహరింపవలసియుండును. ఇంతకు డా॥ మత్తాయ్‌గారు ప్రతిపాదించిన ట్టి శాసనము అవసరమే. కాని, ప్రాంతీయావసరముల నిర్ణయించుటలోను రవాణా ముందు వెనుకల నిర్ణయించుటలోను అధికారులు సలహాసంఘములు కూడ దూరదృష్టితో విశాల దృక్పథముతో వ్యవహరింపవలసి యుండును. రైల్వే రవాణాగాక, శీఘ్రముగ, చౌకగ రవాణా యగుటకు ఇతరమార్గము లున్న అట్టి ర్వాట్లను చేయుటకును, అట్టి అవకాశములున్న సందర్భములలో రైల్వే రవాణా సౌకర్యము నుకల్పించవలసిన దగుటను సలహా సంఘములు ప్రయత్నింపవలెను. ఇంతకు 'రోడ్ రవాణా' సౌకర్యములను వృద్ధి చేయవలసి యుండును. మన దేశమున నదీ ప్రయాణము, రవాణా తగినంతగ వృద్ధి పొందలేదు. రైల్వే రవాణా శాఖామంత్రి వీటినిషయమైకూడ శ్రద్ధవహించి క్రమము చర్యతీసుకొనిన రైల్వే రవాణాసమస్యకు తగు పరిష్కారము లభించును.

ప్రజావసర పదార్థాలకు రైల్వేరవాణాలో ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు

ప్రభుత్వాధికారాన్ని పొడిగిస్తూ కేంద్రశాసనసభ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 19: అవసర పదార్థాలకు రైల్వే రవాణాలో ప్రత్యేక సౌకర్యాలను ఇచ్చే అధికారాన్ని ప్రభుత్వానికి ఇంకొక సంవత్సరం పొడిగిస్తూ ఈవేళ కేంద్రశాసనసభ నిర్ణయించింది. వెనకటి నిర్ణయాన్నిబట్టి ఈ విశేషాధికారం ఈ నెలాఖరుతో రద్దవుతుంది. దీనిని ప్రస్తుత పరిస్థితుల ననుసరించి మరొక సం॥ పొడిగించమని రవాణామంత్రి మత్తయ్ చేసిన ప్రతిపాదనకు కేంద్రశాసనసభ ఆమోదించింది.

దీని ఆవశ్యకతను డా॥ మత్తయ్ ఈ క్రిందివిధంగా వివరించాడు: "ప్రభుత్వం అన్నిటిమీదా కంట్రోళ్లను తొలగించింది కాని దానివల్ల విషమపరిస్థితులు వస్తే వెంటనే నివారించటానికి అనువుగా, రవాణాలో కొన్ని పదార్థాలకు (ప్రజావసరాలు) ప్రత్యేక సౌకర్యాలను ఇచ్చే అధికారం ప్రభుత్వానికి వుండటం అవసరం. ఆహారపదార్థ క్లిష్టస్థితిలో ఉన్న చెన్నరాష్ట్రానికి, రోజూ 10 లేక 15 ప్రత్యేక రైలుబళ్లద్వారా 100 రోజులవరకూ పంపవలసివున్నది. అంతేకాక తూర్పు పంజాబు, పశ్చిమ బెంగాల్‌లలో కాందిశీకుల రవాణా సమస్య కూడా ఉన్నది. ఈ కార్యాలను సక్రమంగా నిర్వహించాలంటే ప్రభుత్వం కొన్ని పదార్థాలకవాణాకు ప్రత్యేక సౌకర్యాలు ఇచ్చే అధికారాన్ని కలిగివుండాలి.

కంట్రోళ్ళు తొలగించటం వల్ల వ్యాపారస్తులు సరుకులను ఎక్కడ పెద్దధర వస్తుందో అక్కడికి పంపుతారు కాని అవి ఎక్కడ అవసరమో చూడరు. అధమపక్షం ప్రజలకు ముఖ్యావసరవస్తువులయినా ఈ విధంగా కాకుండా అవసరమైనచోట్ల అందచేయటం ప్రభుత్వధర్మం. అందువలనకూడా ప్రభుత్వానికి ఈ విశేషాధికారం అవసరం. కాని ఇదివరకు అవసరవస్తువుల జాబితాలోవున్న 99 వస్తువులను ఇప్పుడు 18 తగ్గించాము. అవసరమైన పరిస్థితుల్లో తిరిగీ ఇతర వస్తువులను ఈ పట్టికకు చేర్చే అధికారం ప్రభుత్వానికి వుంటుంది. ఈ ఏర్పాట్లు సక్రమంగా జరిగేటు చూసేటందుకు రైల్వే ప్రాంతీయ కంట్రోలర్లకు తోడ్పడే నిమిత్తం సలహా సంఘాలను ఏర్పరచాలని ఆలోచిస్తున్నాము."

అవసరవస్తువుల జాబితాలోకి కొత్తవాటిని చేర్చేటప్పుడు ప్రజోపయోగాన్ని ప్రధానంగా పరిగణించాలని సంతానం గారు అన్నారు. టి. ఎ. రామలింగం చెట్టియార్ గారు మాట్లాడుతూ సలహా సంఘాల్లో వ్యాపారస్తుల ప్రతినిధులకు స్థానాలివ్వదానికన్నా, స్థానిక ప్రజా ప్రతినిధులకూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకూ, రైల్వే ప్రతినిధులకూ స్థానం ఇవ్వటం మంచిదన్నారు. సలహాసంఘాల్లో రైతులకు ప్రాతినిధ్యం ఉండాలన్, అవసరవస్తువుల జాబితాలోకూడా వేటికి ప్రాముఖ్యత, ఏ వరసలో ఇవ్వేదీ తెలియచేయాలనీ, అనంతశయనంగారు అన్నారు లాలా దేశబంధుగుప్తా గారు న్యూస్‌ప్రింటు (పత్రికల కాగితం)ను కూడా ఆ జాబితాలో చేర్చాలన్నారు.

రవాణామంత్రి ఉచితమైన సమాధానాలు చెప్పినతరువాత కేంద్రశాసనసభ ఈ ప్రతిపాదననూ, కొన్ని ఇతర చిన్నప్రతిపాదనలనూ ఆమోదించింది.

పన్ను ఎగవేత విచారణ సంఘం

నియామకం విషయమై కేంద్రశాసన సభ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 19: రాబడి పన్నులను ఎగవేసే నేరాలను విచారించటానికి ఒక విచారణ సంఘాన్ని నియమించాలనీ, దానికి అనుగుణం 1947 రాబడి పన్ను చట్టాన్ని సవరించాలనీ, ఆర్థిక మంత్రి షణ్ముగంచెట్టి లోగడ ప్రతిపాదించిన బిల్లుమీద సెలెక్టు కమిటీ తన నివేదికను అర్పించింది ఈ నివేదిక ననుసరించి ఆ బిల్లును చర్చించాలని ఆర్థిక మంత్రి ఈ వేళ ప్రతిపాదించగా కేంద్రశాసనసభ, కొంత చర్చ జరిగినమీదట, ఆమోదించినది సోమవారంనాడు శాసనసభ ఈ బిల్లును క్లాజు వెంబడి క్లాజు చర్చిస్తుంది.

బిల్లు వశ్యకతను వివరిస్తూ ఆర్థికమంత్రి ఈ విధంగా అన్నాడు:

"ఈ బిల్లు విచారణ సంఘ అధికారాలను పెంచటానికి ఉద్దేశించబడ్డది. దాని వల్ల అది తన కర్తవ్యాన్ని నెరవేర్చ గలుగుతుంది. సెలెక్టుకమిటీ 3 ప్రధాన సూచనలను చేసింది. (1) ఈ సంఘ కాలపరిమితి 2 సం॥లకు అంతవరకే ప్రభుత్వం కాలపరిమితిని ఇంకొక సం॥ పెంచవచ్చు (2) ఎవరిమీదనైనా కేసు పెట్టబడి ఉప్పుడు తగినసాక్ష్యం లేకపోతే ఇదివరకు ప్రభుత్వమే కేసును ఉపసంహరించుకునేది. కాని ఆ అధికారం ఇప్పుడు ఈ సంఘానికే ఇవ్వబడ్డది (3) ఈ సంఘం యెదుట హాజరయ్యే వ్యక్తులు తరఫున కేవలం న్యాయవాదులకేకాక రిజిష్టర్డ్ ఎకౌంటెంట్లు మొదలైన ఉద్యోగులకు, మొదలైన వారికి కూడా అవకాశం ఇవ్వబడ్డది.

చర్చలో కె. టి. షా గారు మాట్లాడుతూ, ఇప్పుడు ఎంతపన్ను వసూలవుతున్నదో, అంత మొత్తం ఎగవేయ బడుతున్నట్లు తన అంచనాల వల్ల తేలుతున్నదని తెలియజేశాడు. సంఘానికి కాల పరిమితి నిర్ణయించటం వల్ల పట్టుబడి గల నేరస్తులు ఏదో విధంగా కాలాన్ని గడిపి తప్పించుకునే అవకాశం వున్నదని ఆయన అన్నాడు. ఠాకూర్దాస్ భార్గవా, మోహన్లాల్ శక్సేనా, మానవభూషి, అనంతశయనం, టి. టి. కృష్ణమాచారిగార్లు మాట్లాడారు.

చర్చకు ఆర్థికమంత్రి సమాధానమిస్తూ "ఈ విచారణ సంఘం, పన్ను ఎగవేస్తున్న అత్యధిక ధనాఢ్యుల వ్యవహారాలను మాత్రమే విచారిస్తుందనీ, దానివల్ల బీదవాళ్ళకీ మధ్య తరగతులకూ ఏమీ బాధ కలగదనీ హామీ ఇచ్చాడు. దానిమీదట బిల్లును క్లాజువారీగా చర్చించటానికి కేంద్ర శాసనసభ ఆమోదించింది.

"హైదరాబాదును పాలించే హక్కు నైజాంకు లేదు"

సోషలిస్టుపార్టీ తీర్మానం

"అధివేశ ప్రభుత్వం రాయబారాలు విరమించాలి"

నాసిక్, మార్చి 19: యథాతథ ఒడంబడిక అనంతరం నైజాం ధిక్కారాన్ని పొడిగిస్తూ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వనిర్మాణాన్ని వాయిదా వేస్తున్నదనీ, హైదరాబాద్‌తో సాగించే రాయబార తతంగాన్ని భారతప్రభుత్వం విరమించుకోవాలనీ, కోరుతూ, అఖిల భారత సోషలిస్టుపార్టీ సమావేశంలో యీ సాయంత్రం ఒకతీర్మానం ఆమోదింపబడింది.

మొదట్లో, గాంధీజీ స్మృతికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఒకతీర్మానం ఆమోదింపబడింది. హైదరాబాద్ సంస్థానంలో ప్రజాసమరాన్ని బలపరుస్తూ యీ తీర్మానం ఆమోదించబడింది.

"హైదరాబాద్ సంస్థాన ప్రజలు పాలించే హక్కు నిజాంకు లేదని సోషలిస్టులు ప్రకటిస్తున్నారు. హైదరాబాద్ విషయంలో రాయబారాలు జరుపుతున్న ముని ప్రజలను మభ్యపరచడానికే తాము సాగించే రాయబారాలను భారతప్రభుత్వం వెంటనే స్వస్తిచెప్పాలి పాకిస్థానుకు 20 కోట్ల రూ అప్పుయివ్వడం, రహస్యంగా ఆయుధాలను దిగుమతి చేసుకోవడం, యిలాంటి పనులవల్ల నైజాం, యథాతథ ఒడంబడికను ఉల్లంఘించాడు అందుచేత అయనతో రాయబారాలు విరమించాలి.

సంస్థానంలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్లు చేసే దురాగతాలను సోషలిస్టుపార్టీ తీవ్రముగా ఖండించింది. శాంతికాముకులైన హిందూ ముస్లిం ప్రజల ఆస్తిమానప్రాణాలకు ప్రమాదం తెచ్చిపెట్టడానికి యిత్తెహాదుల్ ముస్లిమీన్లు యీ దురాగతాలు చేస్తున్నారని, సంస్థానంలో బాధ్యతాయుతప్రభుత్వ స్థాపన జరిగితేనే, శాంతిభద్రతలు యేర్పడతాయి" అని తీర్మానంలో ఉద్ఘాటింపబడింది.

కాశ్మీర్ యుద్ధగతి

భారతసేనల విజయం

న్యూఢిల్లీ, మార్చి 19: నిన్న మధ్యాహ్నం ఝూనగర్ మీద ఆక్రమించుకొన్న భారతసైన్యాలు అక్కడ తమ స్థావరాలను బలపర్చుకొన్నాయి దుండగులు వదిలివెళ్లిన, ఆయుధాలు, మందుగుండు సామాను, రవాణా శకటాలు, మన సైన్యాలకు చేజిక్కాయి ఝూనగర్ పైకి పురోగమించి, ఆక్రమించుకొన్న పదాతిసైన్యాలకు, రాయల్ ఇండియన్ వైమానికులు బాగా తోడ్పడ్డాయి. ఆకుపచ్చ రంగు సైనిక దుస్తులు ధరించిన దుండగులు మన సైన్యంపై కాల్పులు సాగిస్తూ ... మన సైన్యాలు తరిమివేసి వారిలో కొంతమందిని చంపివేశాయి. ఇద్దరిని ఖైదీలుగా పట్టుకొన్నాయి" అని ప్రభుత్వ రక్షణశాఖా కార్యాలయం ప్రకటించింది. ఝూనగర్ ఆక్రమణసందర్భంలో భారతసైన్యాలను, మేజర్ జనరల్ కుల్వంత సింగ్, స్వయంగా నడిపాడని, జమ్మూనుంచి వచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. ఝూనగర్ దండయాత్రలో మొత్తం 300 మంది దుండగులు హతులైనట్లు తెలుస్తున్నది.

న్యాయ నిర్వహణ

అసెంబ్లీ విమర్శలకు సుబ్బరాయన్‌గారి సమాధానం

శనివారం ఉదయం తిరిగి న్యాయశాఖాడిమాండుపై రాష్ట్రీ అసెంబ్లీలో చర్చ ప్రారంభమైంది. ఈ డిమాండుపై గత మూడురోజులుగా చర్చ జరుగుతూ ఉంది (శుక్రవారం చర్చ 7 వ పేజీలో ప్రకటింపబడింది.)

న్యాయపరిపాలనకు ప్రత్యేక శాఖ (?)

న్యాయపరిపాలన డిమాండ్‌పై చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు శ్రీ మల్లిఖార్జునరావు ప్రసంగిస్తూ న్యాయశాఖను, ఎక్జిక్యూటివ్ నుంచి విభజించటమే కాకుండా, న్యాయశాఖకు సంపూర్ణ స్వాతంత్ర్యం కూడా ఇవ్వబడాలన్నారు. న్యాయశాఖలో కూడా పార్టీ నైతికత ప్రవేశిస్తే దేశం చాలా అధోగతిలో పడుతుంది పైగా ఈ రెండుశాఖలు కలిసిఉండటం మూలాన పరిపాలన చాలా మందంగా పడుతోంది. న్యాయంకూడా హాస్యాస్పదమైపోయింది. న్యాయం లభించాలంటే చాలా కష్టము ప్రయాసలవుతున్నాయి కాని న్యాయశాఖనుమాత్రం ఎక్జిక్యూటివ్‌తో కలిపి, ప్రభుత్వం ఖర్చుల్ని తగ్గించుకో చూస్తోంది. అలాంటి మాపకచట్టము మంటూ చేసి, న్యాయశాఖయొక్క హక్కుల్ని, ఎక్జిక్యూటివ్‌శాఖకు సంక్రమింపచేశారు. మన పోలీస్‌శాఖామంత్రిమాత్రం న్యాయశాఖ పరస్వతంత్రంగా ఉండాలంటూ ఉంటాడు. అలాంటి మాపకచట్టం పేరుట ఒక పోలీస్, ఎవరైనా కాల్చి చంపు ఈ చర్యను ఏ న్యాయస్థానంకూడా ఆక్షేపించలేదు. ఎవరో ప్రజాస్వామ్యప్రభుత్వాలు వారు చేస్తున్న చర్యలే మనకు ఆదర్శాలు కావు వాళ్ళ అవసరాలు మన అవసరాలు కావు. మన దేశపరిస్థితులకు ఇలాంటి చట్టాలు అనవసరం. కార్మికుల సంస్థల్ని నిషేధిస్తూ, కార్మికసంఘ సేవకుల్ని కూడా ప్రభుత్వం నిషేధించారు. ఇది చాలా అన్యాయము. కోర్టులో న్యాయం లభించాలంటే చాలా వ్యయమవుతోంది. కోర్టుక్రమం అంతా చాలా చిక్కుగా ఉంటోంది. ఈ విధానాన్ని సంస్కరించాలి. చిన్న ఉద్యోగులకు సరిగ్గా జీవించటానికి తగిన జీతాలివ్వాలని, న్యాయవాదులపై గల కఠిన నిబంధనలను మార్చు చేయాలని మల్లిఖార్జునరావుగారు కోరారు.

జనాబ్ షజీద్ కోర్టుఫీజుల పద్ధతులు మారి, న్యాయం సంపాదన సుగమం కావాలన్నారు. కోర్టుల్లో ప్రాంతీయభాషలే వాడాలని సూచించారు.

శ్రీమతి లక్ష్మీఅమ్మాళు జనసామాన్యానికందటానికి ఉన్నత తరగతివారు హిందూ మతాంతర వివాహాలు చేసుకొంటే ... ప్రభుత్వం చర్య తీసుకొని వాళ్ళకి మతాంతర వివాహాలు చెల్లవనే శాసనం రద్దుచేయాలన్నారు.

జనాబ్ హమీద్‌ఖాన్ జిల్లాజడ్జీలపై ప్రభుత్వానికి అధికారం ఉండకూడదన్నారు జిల్లాజడ్జీలు, హైకోర్టు జడ్జీల క్రింద ఉండాలన్నారు.

శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నరసరావుపేటలో ఒక సబార్డినేట్ జడ్జికోర్టును స్థాపించటం అత్యవసరమన్నారు. గుంటూరు జిల్లాలో, నరసరావుపేట యొక్క స్థానాన్ని గమనించినవారికి, అక్కడ ఈ లాంటి కోర్టుయొక్క అవసరం కన్పడుతుంది. హైకోర్టుజడ్జీల జీతాల్ని తగ్గించాలి. న్యాయపాలన బాధ్యత చిన్నజడ్జీలకు, పెద్దజడ్జీలకు సమానమే. జిల్లాజడ్జీల యొక్క వారి క్రింద వారి యొక్క జీతాల్ని తగ్గించారు. కాబట్టి హైకోర్టుజడ్జీల జీతాలు కూడా తగ్గాలన్నారు.

డా॥ సుబ్బరాయన్ చర్చలకు సమాధానంచెప్తూ, న్యాయశాఖను, ఎక్జిక్యూటివ్ నుంచి విభజించాల్సిన ప్రయత్నం అంతా అయిందని శ్రీ భాష్యం అనటం సహజమే నన్నారు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నవారు ఎక్కువగా విమర్శించగలరు ఏమయినప్పటికీ మూడునాలుగు నెలల్లో ఈ విభజన జరుగుతుంది త్వరలో ఈవిషయం తేలిపోతుంది భాష్యంగారికి ఈ విషయాలన్నీ తెలుసు. నేను కూడా విమర్శించగలను కాని ఒక పనిచేసేముందు చాలా పరిశోధన జరగాలి.

విభజన జరిగిన తర్వాత ఎట్టి ఒడుదుడుకులు లేకుండా జాగ్రత్తపడాలి. రివిన్యూ బోర్డు హైకోర్టుజడ్జీలు, జిల్లా అధికారుల యొక్క సలహాలను ఈవిభజన విషయంలో తీసికోవాలి హైకోర్టు జడ్జీలను నియమించటంలో, ఇంగ్లాండు ఆచారాల్ని అనుసరించాలనే మా కోర్కె. అక్కడ లార్డ్ చాన్సలర్, ప్రధానితో ఆలోచించి, ఈ జడ్జీలను నియమిస్తాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం, మంత్రుల్ని కనుక్కొనే, గవర్నర్ జనరల్, జడ్జీలను నియమించాలని ఉన్నది. వీరి నియామకాల్లో చాలా ఆలస్యం జరిగి నాట వాస్తవమే. కాని చాలా ఆలోచన "యోగ్యుల్ని ఎంపిక". సమర్థుల్ని జడ్జీలుగా వేయాలి. కుల తత్వాల ప్రసక్తి ఇందులో రాకూడదు.

ఒకరు: జిల్లాజడ్జీల విషయం?

డా॥ సుబ్బరాయన్:— దురదృష్టవశాత్తు, అక్కడ కలెక్టరు తిరస్కరించిన కులభేదాలను లేని సంఘాన్ని చూడాలని నా కోర్కె. హైకోర్టు జడ్జీలను గురించి రజాఖాన్ మాట్లాడిన సంగతులు నాకు ఆశ్చర్యం కలుగజేశాయి. ప్రధాన న్యాయమూర్తి వ్రాసిన ఆ జీవనామాలేఖ చాలా రహస్యమైనది. దాన్ని బహిర్గతంచేయటానికి వీలులేదు కాని అందులో రజాఖాన్ గారి ఆరోపణలు లేవు. నేను ప్రధాన న్యాయమూర్తిని రాజీనామా చేయమని కోరాను. కాని ఆయన నిస్పృహచెంది న్యాయశాఖలో జోక్యం పుచ్చుకొని, న్యాయశాఖ స్వాతంత్ర్యాన్ని చెరిపివేసినట్లుగా అని కొందరన్నారు. అలాంటిదేమీ లేదు. ఇంకా న్యాయశాఖ, ఎక్జిక్యూటివ్ కలిసేఉన్నవి. ఎంతవరకు ఎక్జిక్యూటివ్ జోక్యం న్యాయబద్ధమో, అంతవరకే, జోక్యం పుచ్చుకుంటాను. కాని ఒకొక్కప్పుడు తక్కువస్థితులు వేసుకొవచ్చునని నిర్ధారణ చేస్తాం. అది న్యాయశాఖలో జోక్యం పుచ్చుకోటం క్రిందకు రాదు నేను, న్యాయమూర్తుల తీర్పులను ఆక్షేపణ చేయను. కొండా వెంకటప్పయ్యగారి ఉత్తరాన్ని ఆయన ఉపసంహరించారు. ఆయనంటే నాకు గౌరవం. ఆయన నమ్మినవాటిని ప్రాణాలు తప్పులు ప్రతివారు చేస్తారు అలాగే మేమూ చేసిఉంటాము. కాని వాటిని సరిదిద్దుకుంటూనే ఉన్నాము. యీనాటి యువకుడు (శ్రీ రాఘవయ్య) నేను ఏదో పోలీసుల చర్యలను సమర్థిస్తున్నానని, వాటిని దాస్తున్నానని అన్నాడు. అలాంటిదేమీ లేదు. ఈ రాష్ట్రంలో క్రిమినల్ కేసులు చాలా సమర్థతతో నిర్వహింపబడుతున్నాయి. మన మేజిస్ట్రేటులు చాలా సమర్థులు క్రిమినల్ కేసుల్లో చాలా కాలం చాలా సాయి దాలకు, ముద్దాయిలను చిక్కులు పెట్టకూడదని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు వెంటనే సలహా ఇస్తాను పంచాయతీకు, న్యాయస్థానపు హోదా ఇవ్వాలని కొందరన్నారు. కాని విద్యాయోగ్యతలు తక్కువయిన వప్పుడు కాస్త ఆలోచన చెయ్యాల్సివచ్చింది. యీనాటి సభ్యుడు నాకు క్రిమినల్ అనుభవం ఉందోలేదో అని శంకించాడు. నాకు క్రిమినల్ అనుభవంలేదు (నవ్వు) కాని అది ఎలా ఉండవలెనో నాకు తెలుసు. ఈ తరఆర్యాట్ ముస్లిం సభ్యుడు, న్యాయశాఖ అన్యాయశాఖ అయిందన్నాడు. అది ఒట్టినాన్‌సెన్స్

శ్రీ సలాంగారు: నాన్సెన్స్ అనే మాట శిష్టాచారబద్ధమైనదేనా?

స్పీకర్: కాదు.

డా॥ సుబ్బరాయన్: అయితే నేను దాన్ని ఉపసంహరించుకుంటున్నాను ముస్లిం లీగ్ సభ్యులు, న్యాయశాఖలో కూడా కుల మత తత్వాలు వస్తున్నాయన్నారు. ఆ మె యీ సంగతిని ఇప్పటికి తెలుసుకోటం ముదావహం. కుల మత భేదాలమూలాన మనవారి నిపుణ్యాలవలన మనకు లభించే లాభాలు తప్పిపోతాయి. మనకు మంచి సమర్థులు కావాలి. పరిశోధనలుచేసి మన దేశాన్ని అభివృద్ధి చేయగలవారు కావాలి. కుల, మత తత్వాల సంకుచితదశలో నేవా పదవిని ఒక సబార్డినేట్ జడ్జికోర్టును స్థాపించు విషయంలో అధికారులు సుముఖులుగా లేరు. ఇంకా కొంతకాలం ఆగవలెనని వారి భావం వారికి, ఒప్పుకోమని ప్రేరేపిస్తున్నాను త్వరలో అక్కడ సబార్డినేట్ జడ్జికోర్ట్ స్థాపింపబడుతుందనే నా ఆశ. ఆర్. యస్. యస్. వారిని, సేవాదళ్ గార్డ్స్‌ను, మరెవరినైనా, అవసరంగా ఒక్క నిమిషంకూడా ఎక్కువకాలం నిర్బంధంలో ఉంచాము. ఇద్దరి కేసులు విచారిస్తున్నాము. బీబీ సాహెబా కోర్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డా॥ సుబ్బరాయన్ కోరారు.

తీర్మానం ఉపసంహరింపబడింది. డిమాండును అంగీకరించారు.

సభా కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2-30 గంటలకు వాయిదా వేస్తూ, స్పీకర్ సాయంత్రం నిరాహ తీర్మానంపై చర్చ గంటసేపుమాత్రమే జరుగుతుందని చెప్పారు లీగ్ సభ్యులు కొంత అసంతృప్తి వెల్లడించినప్పటికీ, నిబంధనలపై తర్జనభర్జనలు ప్రారంభించినప్పటికీ, స్పీకర్ తమ ఈ తీర్పు న్యాయమేనని గట్టిగా చెప్పారు.

సృష్టి వైపరీత్యం

చంద్రగిరి, మార్చి 18: మొన్న నిచ్చుట ఒక వరాహమునకు 8 కాళ్లు 4 చెవులు, 2 తోకలు, 1 తలగల పిల్ల పుట్టి, కొంత సేపటికి చనిపోయినది దానిని స్థానికబోర్డు హైస్కూలులో ఉంచిరి. ప్రజలు గుంపులుగా వచ్చి చూచుచున్నారు.

తిరుపతి మధ్యసంఘం ఎన్నికలు

తిరుపతి, మార్చి 16: స్థానిక మధ్యసంఘసభ్యులు మొన్న సమావేశమై శ్రీ ... సంవత్సరమునకు శ్రీ నారాయణ దాసుగారిని అధ్యక్షులుగాను, శ్రీ ఎస్. ... రావుగారిని కార్యదర్శిగాను ఎన్నుకొనిరి.

స్వ. వి

సోషలిస్టుపార్టీసభ

(1-వ పేజీ తరువాయి)

"మతాన్ని లేక సంఘాన్ని, లేక వెనుకబడి ఉండడాన్ని, ఆధారంగా తీసుకొని కొన్ని ప్రత్యేక సౌకర్యాలను కల్పించడం చాలాకృత్రిమమైనపని. ఇలాచేయడం ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధమే గాక, మతతత్వానికి సీయిపోసి పెంచడము, ప్రత్యేక నియోజక వర్గాలను మతతత్వ రాజకీయవాదులు కోరడానికి తగిన ప్రోత్సాహమివ్వడము అవుతుంది శాసనసభలలో స్థానాలను ప్రత్యేకించినంతమాత్రాన, సమర్థులైన నాయకులు ఎన్నుకోబడడం జరగదని, అధికసంఖ్యాకుల చేతుల్లో కీలుబొమ్మలవలె వర్తించేవారే ఎన్నిక అవుతారని, యీ రాజకీయవాదులు వాదిస్తారు. కాబట్టి మన రాజకీయ జీవితంలో, మతతత్వ రాజకీయ పార్టీలను సమూలంగా శాశ్వతంగా తుడిచి పెట్టుకోవాలంటే, శాసనసభలలోనూ, ఉద్యోగాలలోనూ యిలా స్థానాలను ప్రత్యేకించే పద్ధతి కూడా పోవాలి.

సంస్థానాల సమస్య

"భారతదేశం సర్వస్వతంత్ర స్థాయిని పొందడానికిగాని, ప్రజాస్వామ్య బద్ధమైన రాజ్యం కావడానికిగాని, సంస్థానాలు అడ్డుగా వున్నవి. చివరకు, భారత యూనియన్‌లో అంతర్భాగంగా చేరే సంస్థానాలు 19 మాత్రమే ఉంటాయని, మిగతా సంస్థానాలు, భారత యూనియన్‌లో, లీనమైపోవడమో లేక సౌరాష్ట్రం వంటి పెద్ద సంస్థానాలుగా తయారవడమో జరుగుతుందని, భారతరాజ్యాంగ ముసాయిదా సూచిస్తున్నది. యూనియన్ రాష్ట్రాలలో సంస్థానాలు లీనమైపోవడం మనకు ముదావహమే అయినప్పటికీ, చిన్న చిన్న సంస్థానాలను సౌరాష్ట్రంవంటి పెద్దసంస్థానాలను యేర్పాటుచేయడం మనం హర్షించలేము. అదిగాక రాజ్యాంగ ముసాయిదాలో ఊహించబడిన 19 సంస్థానాలు ఆయా సంస్థానాధీశులక్రింద చిరకాలం ఉంటాయనే నమ్మకంగూడా మనకు లేదు. చిన్న చిన్న సంస్థానాలను, పొరుగున ఉన్న యూనియన్ భూభాగంలో కలిపివేయగలిగిన సంస్థానప్రజల ఉద్యమాలను నిరాటంకంగా సాగనిచ్చి ఉన్నట్లయితే, పెద్ద సంస్థానాలు గూడా నామరూపాలు లేకుండాపోయి ఉండేవి. సంస్థానాలను, యూనియన్‌లో లీనం చేయడంలో పేరు ప్రతిష్టలు ప్రజలకేగాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి గావు.

సర్దార్ పటేలును స్తుతించేవారు, యీ పేరుప్రతిష్టలను ఆయనకు అంటకట్టారు. భారతదేశంలో యేది జరిగినా దానికి కారకుడు సర్దార్ పటేలేననే భావం కాంగ్రెసు ప్రజలలో వ్యాపించింది. ఇలా అనడం బట్టి ఫాసిస్టుపాలన స్ఫురణకు వస్తున్నది. ఎక్కడ ఏమి జరిగినా దానికి బాధ్యుడు ఆ పాలకుడే కారణం అని పాశ్చాత్య పాలనలోని ప్రజలు భావిస్తారు.

సౌరాష్ట్రనిర్మాణాన్ని ప్రోత్సహించడానికి, అలా యేర్పడిన సౌరాష్ట్రాన్ని గుర్తించడానికి ఎక్కువగా సర్దార్ పటేలే బాధ్యుడు. వాస్తవిక స్థితిని తెలుసుకొని, కథియవార్ ప్రజలు యీ మోసకృత్యాన్ని విచ్ఛిన్నం చేయగలరనే ఆశ ఒక్కటేకద్దు, సౌరాష్ట్రాన్ని గుర్తించడం, వాస్తవంగా సంతాపకరమైన విషయం. కొంతమంది సంస్థానాధీశుల వ్యవహారాలపట్ల శ్రీ జయప్రకాశ్ (?) ఆశ్చర్యం నిరసన తెలపడం ప్రారంభించాడు నిరంకుశ సంస్థానాధీశులకు, శాశ్వతంగా పెన్షన్లివ్వడానికి కావలసిన కోటాదిరూపాయలను నష్టముచేసే బరువంతా ప్రజాసామాన్యమీద పడుతుంది" సంస్థానశాఖ చాలా సంకుచితదృష్టితో వ్యవహరిస్తున్నది. సంస్థానసమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందనీ, సంస్థాన ప్రజలు తమ ఉద్యమాలను విరమించాలని యిటీవల చేసిన ప్రకటనలో యీ ప్రాంత్య దృష్టిభావం వెల్లడిఅయింది కొల్హాపూర్ భారత యూనియన్‌లో కలసిపోవాలని సంస్థాన ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు కోరుతున్నప్పటికీ, ఆసంస్థానాన్ని యథాతథంగా ఉంచడానికే ప్రయత్నం జరుగుతున్నది. ఇక హైదరాబాద్ విషయంలో నైజాంతో ఒక ఒడంబడిక రావడానికి చేసిన ప్రయత్నాలన్నీ ప్రయోజన శూన్యంగా పరిణమించాయి. పైపెచ్చు, ప్రతీఘాతుకులైన యిత్తెహాదుల్ ముస్లిమీన్లు, నైజాము తమస్థితిని బలపర్చుకోడానికి అవకాశం ఇవ్వబడింది. నైజాంతో నిమిత్తంలేకుండానే, హైదరాబాద్ సంస్థాన ప్రజాభీష్టాన్ని తెలుసుకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. భారత యూనియన్‌లో, లాంఛనప్రాయంగా గూడా, చేరడానికి హైదరాబాదు నిరాకరించడం కేవలం తలంపు జరిగిన సంఘటన గాదు.

పాకిస్థాన్, భారతదేశాలమధ్య యుద్ధం సంభవిస్తే, భారతదేశానికి సడెల్లో బాకువలె ఉండాలని హైదరాబాదు ఉద్దేశ్యం. ఈ ఉద్దేశ్యంతో పన్నిన పన్నుగడే, హైదరాబాద్ భారత యూనియన్‌లో చేరకపోవడానికి కారణం.

భారత సమాఖ్య భూభాగంపై జరిగిన దాడుల విచారణ

జాయింటుగా జరపడం గురించి నైజాం అధికారులతో ఆధినివేశ ప్రభుత్వ సంప్రతింపులు

న్యూఢిల్లీ, మార్చి 19 : నేడు భారత ప్రభుత్వ పార్లమెంటులో సర్దార్ పటేలు గారి పక్షాన ఖజానామంత్రి ఆర్. కె. షణ్ముగంచెట్టిగారు జవాబు చెప్పుచు యిటనిరి. నైజాము రాష్ట్రములోని ఇత్తేహాదుల్ రజాకార్లు సరిహద్దులు దాటి ఇండియా ప్రభుత్వ ప్రాంతములోనికి తరలి వచ్చుచున్న మాట నిజమే. ఇట్టి అక్రమ ప్రవేశమును అరికట్టుటకు తగిన బందోబస్తులను చేయుటకు ఇంకా కొంతకాలము పట్టును.

1948 జనవరి ఫిబ్రవరి మాసాలలో నైజాము సరిహద్దువద్దనున్న మధ్యపరగణాల వద్ద 16 సంఘటనలు జరిగెను. సుమారు రూ 16 వేలు కిమ్మతుగల ఆస్తి నష్టమైనది. మద్రాసురాష్ట్రము, బొంబాయి రాష్ట్రము సరిహద్దులలో జరిగిన సంఘటనల వివరములుగూర్చి ఇండియా ప్రభుత్వమునకు తెలియదు.

ఇందుకొరకై ఏవిధమైన బందోబస్తులు చేయవలెననే విషయము ఆలోచింపబడుచున్నది. నైజాము గవర్నమెంటుకు యీ విషయమై తెలియజేయ ఇట్టి సరిహద్దు సంఘటనలను నివారించుటకు తమ శక్తికొలది ఏర్పాట్లు చేయుదుమని వాగ్దానము చేసిరి.

ఈ సరిహద్దు ప్రాంతములలో జరుపబడిన దాడులవల్ల కలిగిన నష్టమెంతవరకు కలదో పరిశీలించి నిర్ణయించుటకై హైదరాబాదులోని ఇండియా ప్రభుత్వ ...

రావు, బళ్ళారిజిల్లాలో నాడిబాగి అనే గ్రామములో ఫిబ్రవరి 28 వ తేదీని జరిగిన ఒకసంఘటనగూర్చి సమాచారం తెలుసుకొనవలసినపుడు హైదరాబాదు ... బాను సరిహద్దులలో జరుగుచున్న మరికొన్ని సంఘటనల ప్రసక్తి వచ్చినది.

నైజాంనుండి వచ్చిన ఒకముఠా హత్య బంకిపోటుచేసిన వర్తమానం అధికారికంగా ప్రభుత్వానికి అందినదని హోం మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ గారు ప్రశ్నోత్తరములలో తెలిపిరి. ఈ సంగతి హైదరాబాదు ప్రభుత్వానికి తెలిపి తగుచర్య తీసుకోవలసిందని అక్కడి ఇండియా ప్రభుత్వపు ఏజెంటు జనరలును కోరడమైనది. ఈ విషయం ఇండియా ప్రభుత్వానికి కూడా తెలియజేయబడెను దీనిగూర్చి హైదరాబాదు ప్రభుత్వానికి అధిక్షేపణ తెలిపి నష్ట పరిహారముకూడా కోరమని ఏజెంటు జనరలుకు ఇండియా ప్రభుత్వం ఉత్తరువు చేసియున్నది. అట్టి సంఘటనలు జరగనీయకుండా చూచుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని గ్రామస్థులలో ధైర్యం, విశ్వాసం పురికొల్పుటకు ప్రయత్నిస్తున్నదని కూడా వారు నుడివిరి.

ఫిబ్రవరి 15 తేదీ రాత్రి మరొక గ్రామం మీదకూడా యిట్టి దాడి జరిగినదని శ్రీ ఎన్. శంకరరెడ్డిగారు తెలిపిరి.

సరిహద్దు ప్రాంతాలలో జరిగిన ప్రతి సంఘటన వర్తమానము ఏజెంటు జనరల్‌కును ఇండియా ప్రభుత్వానికిని తెలియజేయు ...

...

యధాతధపు ఒడంబడిక గడువు పూర్తి అయ్యేలోపల పాకిస్తాన్ నిర్ణయమైన ఒడంబడికను వ్రాసికొను విషయమై ఏర్పాటు జరుగగలవు

పాకిస్తానుకు రూ 20 కోట్లు నైజాము ప్రభుత్వము పెట్టుబడి పెట్టెను. నైజాము రాష్ట్రంలో ఇండియా ప్రభుత్వ ద్రవ్యం చలామణీ కాకుండా నిషేధించెను. ఇది యధాతధపు ఒడంబడికను ఉల్లంఘించుట యగునా కాదా యను విషయమై ఉభయ ప్రభుత్వాలకు మధ్య సంప్రతింపులు జరుగుచున్నవి.

సరిహద్దు సంఘటనల పరిశీలనాధికారి నియామకం

బెజవాడ, మార్చి 18 : హైదరాబాదు, చెన్నరాష్ట్రముల సరిహద్దులలో జరుగుచున్న సంఘటనల విషయమై పరిశీలించుటకుగాను ప్రత్యేక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమింపబడిన శ్రీ దామరాజు వెంకటేశ్వర్లుగారు యీ నెల 20 వ తేదీన బోనకల్లులో చార్జి పుచ్చుకొనెదరు. శ్రీ వెంకటేశ్వర్లుగారు త్వరలో సంఘటనలు జరిగిన సరిహద్దు గ్రామములలో పర్యటించి ఇండియా ప్రభుత్వమునకు ఒక నివేదిక ...

హైదరాబాదుకు మదరాసు ప్రభుత్వ అధిక్షేపణ

మదరాసు, మార్చి 19 : ...

జమీనులశిస్తు తగ్గింపు

ప్రత్యేకోద్యోగి వివరణ

మదరాసు, మార్చి 19 : శ్రీ ఎస్. వి. రామమూర్తిగారి ... జమీందారీరద్దు ప్రత్యేకోద్యోగి, విన్న విలేఖరుల సభలో ప్రసంగించుచు, శిస్తు తగ్గింపు చట్టము అమలు జరిగినపుడు 10,000 జమీను గ్రామాలలో జరుగవలసియుండెనియు, అవి 10 నెలలలో పూర్తిచేయుదలచితిమనియు చెప్పిరి.

జమీనాలు, ఎస్టేటులకు ... 26,600 చదరపు మైళ్ళు ... 4,600 చ. మైళ్ళు, ఇందు 11,000 చ. మైళ్ళ ... ఉన్నది.

1857 చట్టం (1-7-47) ...

... సాయంత్రం 5 గంటలనుంచి 7 గంటలవరకు ...

మొదటి నెలలో (అనగా ఏప్రిలులో) 300 నుండి 500 వరకు గ్రామాలను పూర్తిచేసి, వాటి శిస్తుల తగ్గింపు రేట్లు గజిటులో ప్రకటించగలమని, తరువాత నెలకు 1000 గ్రామాలు పూర్తిచేయగలమని చెట్టియారుగారు తెలిపిరి.

ధాన్యం అవసరంగా ఉంచినందుకు శిక్ష

...

మిలిటరీ భవనాల కొనుగోలు

అవడిలోను యితర స్థలాలలోను గల మిలిటరీ భవనాల కొనుగోలు విషయమై శ్రీ యన్. బి. ఆశీర్వాద్ ప్రశ్నకు సమాధానం చెప్పుచూ అవడి మిలిటరీ భవనాలను కుమాస్తాలు పారిశ్రామిక కార్మికుల నివాసములకుగాను ఏర్పాటు చేయవలెనని సూచన గావింపబడినదని, అవడిలో ఎన్ని భవనాలు లభించగలవనే విషయముగాని ఎంతకాలంలో లభించగలవనే సంగతిగాని నిరాధారణగా సమాచారం తెలియరాలేదు కాబట్టి వాటిని యేవిధముగ ఉపయోగించుకో వలెననుటగూర్చి యింకా యెట్టి స్కీముగాని ఆలోచించ లేదనికూడా పలికిరి.

వరి, గోధుమ, తవుడుమీద కంట్రోలు తొలగింపు

...

విద్యాసంస్థల ... వేత

రాష్ట్రప్రభుత్వ విధానంపై అసెంబ్లీలో విమర్శ

...

కాజేపల్లి గూడెం ... సమావేశం

...

బెంగాల్ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

బెజవాడ, మార్చి 16 : బెంగాల్ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభ యిటీవల ... జరిగెను. అఖిల భారత విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ బి. ఎల్. సుందరరావుగారు ఉపన్యసించుచు, యూనియన్ ప్రజలు మాదిరిగానే స్వాతంత్ర్యము పొందుటకు నిజాం ప్రజలు పోరాటము సలుపుచుండిరనియు వారికి అన్ని విధముల సహాయము చేయుట యూనియను ప్రజల కర్తవ్యమనియు చెప్పిరి.

కాశ్మీర్ సమస్యపై చైనా తీర్మానం: భద్రతా మండలి సభ్యుల ధోరణి

సిరియా, కొలంబియాల ప్రాతికూల్యం: సోవియెట్ ప్రతినిధి అస్పష్ట వైఖరి

లేక్‌సక్సెస్, మార్చి 20: కాశ్మీర్ సమస్యపై అర్థశతాబ్దానంనుంచి చైనా ప్రతినిధి ప్రతిపాదించిన తీర్మానం భద్రతామండలి ... ఈ తీర్మానాన్ని భద్రతామండలి సభ్యులందరూ, ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు ... పరిశీలిస్తున్నారు.

...

భారత ప్రతినిధివర్గ నాయకుడు గోపాలస్వామి అయ్యంగారు స్వదేశం వెళ్ళినప్పుడు, భద్రతామండలి సభ్యులు కాశ్మీర్ సమస్యపై తమ తొలి అభిప్రాయాలను కొంతవరకు మార్చుకొన్నందుకు భారత ప్రభుత్వ ప్రతినిధులు హర్షిస్తున్నారు.

పాకిస్తాన్ ధోరణి

...

కాశ్మీర్ వివాదంలో బ్రిటిష్ ప్రతినిధి వర్గం కృషి

లండన్, మార్చి 19 కాశ్మీర్ వివాద పరిష్కారానికి తోడ్పడే ఎట్టి సంతృప్తికరమైన ఏర్పాటూ ఇంకా జరుగలేదని లేక్‌సక్సెస్‌నుండి వచ్చే వార్తలను లండన్‌లోని రాజకీయవర్గాలు విశ్వసిస్తున్నారు.

భారత, పాకిస్తాన్ ప్రతినిధులమధ్య చర్చలు జరుగుతున్నాయి. ...

కాశ్మీర వివాద పరిష్కారం కాగలదనే ఆశ కనబడకపోయినా, మరొక వారం రోజులలో ఇరుపక్షాలూ అంగీకృతమైన సూచనలు జరగవచ్చునని గ్లోబ్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

కష్యూ నిజంపట్ల ప్రాతికూల్యం

[1-వ పేజీ తరువాయి]

...

అమెరికా ... స్మృతి

[1-వ పేజీ తరువాయి]

...

కొల్హాపూర్ మంత్రివర్గం బర్తరఫు

బొంబాయి, మార్చి 20: "కొల్హాపూర్ మహారాజాతో జరిపిన సంప్రతింపుల ఫలితంగా ...

(1) వింధ్యప్రదేశ సమాఖ్య: ఈ సమాఖ్యలో రేవా, బుందేల్ ఖండ్ సంస్థానాలు చేరాయి. ఇది ఏప్రిల్ 1 వ తేదికి అమలులోకి వస్తుంది. ఇది 25,000 చదరపు మైళ్ళ విస్తీర్ణంకలిగి 36 లక్షల జనాభా, సాలీనా 2½ కోట్ల ఆదాయమూ కలిగివుంటుంది. దీనిలోని సంస్థానాల సంఖ్య 34.

(2) మార్చి 25 వ తేదీన రాజస్థాన సమాఖ్య అమలులోకి వస్తుంది.

(3) గుజరాత్ సంస్థానాధీశులు కొందరు తమ అధికారాలను బొంబాయి ప్రభుత్వానికిచ్చివేయడానికి అంగీకరించారు. ఇలా అంగీకరించిన సంస్థానాల వైశాల్యం 27,000 చదరపు మైళ్ళు, 2½ లక్షల జనాభా, 1½ కోట్ల సాలీనా ఆదాయమూ కలిగివున్నవి.

(4) బరోడా : బరోడా మహారాజాతోను, దర్బార్ గోపాలదాస్‌తోను జరిపిన సంప్రతింపుల ఫలితంగా ...

"ఇది విచార వత్సరం"

'హోలీ' వేడుకలు కూడదని రాజేంద్రబాబు ఆదేశం

వార్ధా, మార్చి 19: "హోలీపండుగ సందర్భంగా హోలీపండుగ వేడుకలను ... చేయటం మామూలు. కాని ఒక కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఆ దుఃఖంతో వారు హోలీపండుగను జరుపుకొనరు. ఈసంవత్సరం భారత కుటుంబానికి తండ్రియైన గాంధీజీ చనిపోయారు. ఈ దుఃఖసమయంలో హోలీ పండుగ చేసుకోవటం అనుచితం కనుక మానివేయవలసిందని విజ్ఞప్తిచేస్తున్నాను." అని బాబూ రాజేంద్రప్రసాద్ నేడు ప్రకటించారు.

ధాన్యసేకరణలో తగ్గుదల నిలవస్థితి తృప్తికరముగా నున్నది

మదరాసు, మార్చి 19: మార్చి 13 వ తేదీతో అంతమైన వారమున చెన్నరాష్ట్రములో మొత్తం 32254 టన్నుల ధాన్యం సేకరించబడినది. ఈ మొత్తం వెనుకటి వారంలో కంటె 4269 టన్నులు తక్కువ. తూర్పు గోదావరి జిల్లాలో 2161, కృష్ణ 3659 గుంటూరు, 2482 పశ్చిమ గోదావరి 3417 తంజావూరు 12704 నెల్లూరు 1775 టన్నుల ధాన్యం సేకరణ జరిగినది.

ధాన్య సేకరణ తగ్గినా మొత్తం నిలవ 280669 టన్నుల నుండి 294005 టన్నులకు పెరిగి సంతృప్తికరముగా నున్నది.

శ్రీ మాధవమీనన్

చెన్నపట్నం, మార్చి 19: ...

జిల్లా బోర్డులు

...

కాంగ్రెస్‌పక్ష నాయకత్వం

ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చడానికి తీవ్ర ప్రయత్నాలు

అంతిమ విజయంలో ప్రభుత్వ పక్ష విశ్వాసం

రాష్ట్ర శాసనసభల కాంగ్రెస్ పక్ష నాయకత్వానికి 26 వ తేదీ తిరిగి ఎన్నిక జరుగనున్నది. నిబంధనావళిని అనుసరించి ప్రతిసంవత్సరం లాంఛనంగా నైనా ఈ ఎన్నిక జరుగవలసివున్నది. కాని ఏ సంవత్సరానికి ఆసంవత్సరం ఎన్నిక కేవలం లాంఛనంగా మాత్రమే ఉండక, కాంగ్రెస్ పక్షంలోని వివిధవర్గాలు తమ బలాబలాల్ని చూచుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తూవున్నవి. ...

...

ఏమైనా ఐక్యతఅని, ఆంధ్రులందరూ ఒక్క తాడుమీద నడవాలనే నినాదాలు మళ్లీ వినిపిస్తున్నవి. ముస్లిములసు చింత కాయలు రాల్తాయా అని మంత్రి వర్గ సభ్యులంటున్నారు. ...

రాష్ట్రక్షేమం దృష్ట్యా ... ఆంధ్ర ... పెద్దలు ...

సారచేపకు 3 గురి బలి

గోవిందస్వామి (20 సం॥) అను బొండితోపు నివాసి మదరాసు హార్బరు ఎదురుగ సముద్రంలో ... స్నానం చేయుచుండగా సార చేప కాలు కరచి ... జనరలు ఆస్పత్రిలో చేర్చగా ... రాత్రి చనిపోయెను. గత పక్షం దినములలో యిట్లు సార చేపచే కరచి చచ్చినవారు యితనితో మూడవవారయిరి.

హిందూపురం మునిసిపల్ ఛైర్మన్ ఎన్నిక

హిందూపురం, మార్చి 1? : ...

పాకిస్తాన్ విప్లవం

పాకిస్తాన్‌నుండి 5899 టన్నుల ... 1661 టన్నుల ...

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్న ఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించు వది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచ్చును. కాన పరమ ప్రమాణములుగా ఎంచరాదు.]

మార్చి 21 వ తేదీ మొదలు మార్చి 27 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (మీనం) కుజకేతువులు (కటకం) బుధుడు (కుంభం) శుక్రుడు (ధనుస్సు) గురుశనులు ([illegible]). చంద్రుడు (కటక, సింహ, కన్య, తులలో). 21 రాహుచంద్రుల (కలయిక). 22 రాహు చంద్ర, కుజచంద్ర (కేంద్రం), శనిచంద్ర, కుజచంద్ర (కలయిక), గురుచంద్ర (కోణం), 23 శుక్రరవి (కేంద్రం), బుధచంద్ర (సమసప్తకం), రాహుచంద్ర (కోణం) 24 గురుచంద్ర (కేంద్రం), 27 బుధచంద్ర (కోణం).

ధరలు

ప్రత్తి (జారిల్లా) నూలు వస్త్రాలు

26 నుంచి సప్తమక, రాహుకేతువుల ... ప్రత్తి (జారిల్లా) మార్కెట్టులో ... ధరలను తగ్గించకేవు 26 కోణం నుండి స్వల్పంగా అమ్మకం లాభకరంగా ఉంటుంది.

వెండి–బంగారాలు

23 మార్కెట్టు స్తబ్దం. ... అమ్మి సొమ్ము చేసుకొనుటకే ... [illegible]

శనగలు

[illegible]

ధాన్యములు–ఆహారవస్తువులు

[illegible]

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

[illegible]

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు రోహిణి, మృగశిర 1 2 పాదాలు)

[illegible]

మిథునం (మృగశిర 3 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

[illegible]

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

[illegible]

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

[illegible]

... ఐశ్వర్యాలాభకరం. 25 26 లలో స్వేచ్ఛగా ఉండవలెను.

కన్య (ఉత్తర 2 3 4 పాదాలు హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీరనుకొనేది ఒకటి జరిగేది మరొకటి. అలాగే వ్యాపారవ్యవహారాల్లో మీ ప్రవర్తన విమర్శింపబడును. మిత్రుల సహకారముతో ... 24 మధ్యాహ్నం నుండి 26 మధ్యాహ్నం వరకు ప్రయాణం అపాయకరం. 27, జాగ్రత్తగా ఉండవలెను. 24, శుభవార్త.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ పరిస్థితులు గతవారం కంటే ప్రోత్సాహకరంగా ఉండగలవు. ... 21, 27 ... 23 ... 24 శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ఈవారంలో 22 మధ్యాహ్నం వరకు ... ఆరోగ్యం ... 23 లేదా ప్రయాణానికి మేలు. బంధువులను కలుసుకొంటారు. ... 25 28 లలో ... 26 27 లలో ... 24 శుభ ...

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

[illegible]

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1 2, పాదాలు)

[illegible] 21, 27 ...

కుంభం (ధనిష్ఠ 3 4, పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

[illegible] 22, 23 ...

మీనం (పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

[illegible] 25 ...

నాస్తికులు–ఉద్యోగాలు

నర్సింగ్‌హోమ్ లపై అసెంబ్లీలో ప్రశ్నలు

చెన్నపట్నం, మార్చి 19: [illegible]

... మార్క్స్‌మన్ ... ఉపాధ్యాయులుగా చేస్తూ, మతవిద్వేషాల్ని ప్రబోధిస్తున్నారా?

మంత్రి: ఆవిషయం నాకు తెలియదు

నర్సింగ్ హోంలను లైసెన్సులు

శ్రీగం అమీరుద్దీన్: నర్సింగ్ హోంల్ని రిజిష్టర్ చేయించుకోవాలని ఉత్తర్వు చేశారా అని అడగ్గా, మంత్రి ఎ. బి. షెట్టి, అలాటి శాసనం ప్రభుత్వాలోచనలో ఉన్నదన్నారు.

శ్రీగం అమీరుద్దీన్: చాలాచోట్ల ఈ నర్సింగ్ హోములు, మోసం చేస్తున్నవి. ఈ విషయంలో ఏం జరుగుతోందో మంత్రి గారొకసారి పరిశీలిస్తారా?

మంత్రి: ఏం జరుగుతున్నదో నాకు తెలియదు. కాని త్వరలో నర్సింగ్ హోముల విషయమై చట్టాన్ని చేయాలని ఆలోచిస్తున్నాము.

శ్రీగం: రెండేళ్ల క్రిందట ఇల్లాంటి ప్రశ్న వేసినప్పుడే, ఇదే సమాధానం వచ్చింది.

మంత్రి: అప్పుడు చట్టం చేయాలని లేదు. ఇప్పుడు చట్టాన్ని పరిశీలిస్తున్నాము.

లేడీ వెల్లింగ్టన్ కాలేజి ఉపన్యాసకులు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, లేడీ వెల్లింగ్టన్ కాలేజిని ప్రభుత్వం తీసుకుంటూ, కాలేజీ సిబ్బందిని కూడా తీసుకొన్నారా ... ఏవో ఆరోపణ ఉన్నమాట వాస్తవమేనా అని అడిగారు. మంత్రి అవినాశిలింగం, సిబ్బందిని ప్రభుత్వంవారు తీసికొన్నారు. ప్రిన్సిపాల్ ముందుగానే రాజీనామా ఇచ్చినది, ... సమాధానమిచ్చారు.

దివి తాలూకా పశుప్రదర్శనం

చల్లపల్లి, మార్చి 16: దివి తాలూకా పశుప్రదర్శనము యీనెల 14, 15 తేదీలలో యిక్కడ జరిగెను. మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుగారు ప్రారంభోత్సవము జరిపిరి. దాదాపు 200 పశువులు ప్రదర్శనములో పాల్గొనెను. ఉత్తమ పశువులకు మచిలీపట్నం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు బహుమతులను పంచిపెట్టిరి.

రైలు ఇంజను కింద పడి 50 ఏండ్లవాని మరణం

నెల్లూరు, మార్చి 16: ఈదినం మధ్యాహ్నము 12 గం॥ లకు కాళహస్తి నుండి రేణిగుంట పోవు రైలు ... వెంకటనారాయణ 50 ఏండ్ల ... యింజను క్రిందపడి చనిపోయెను. పోలీసువారు దర్యాప్తు జరుపుచున్నారు. (స్వవి)

న్యాయశాఖా విభజన ఆలోచించవలెను

హైకోర్టు జడ్జీల నియామకం గూర్చి విమర్శ

ప్రభుత్వపు న్యాయవిధానంపై తాతాచారిగారి కథ

చెన్నపట్నం, మార్చి 19: న్యాయపాలనా శాఖ డిమాండ్పై శాసనసభలో చర్చ ప్రారంభమైనప్పుడు జనాబ్ రజాఖాన్ డిమాండ్పై తమ ... సాగిస్తూ, చీఫ్జస్టిస్ ప్రధాన న్యాయమూర్తి రాజీనామా ఇవ్వటంపై చాలా ... న్యాయమూర్తి న్యాయమూర్తుల ... నియమించటానికి ... ప్రభుత్వానికి ... ప్రధాన న్యాయమూర్తి ... అద్భుతమైన ... న్యాయపాలనలో ప్రభుత్వ ... ప్రధానంగా ప్రధాన న్యాయమూర్తికి దర్శన మివ్వవన్నారు. ... [illegible]

[illegible]

దీనిని గురించి హిందూదేశమునకు చట్టం నిర్మాణం చేయుచున్న ప్రజాపాలనకు బహు శ్రద్ధ తీసుకొనవలసినదని నమ్ముచున్నాను.

ఈ హోంమంత్రిగారు మద్రాసు హైకోర్టు జడ్జీలపదవులలో ప్రస్తుతం కలిగిన ఖాళీలను పూర్తిచేయు తరుణమందు ఇట్లు నలుకుట సమంజసము కాదని ఈమంత్రిగారి వృద్ధముల ప్రకారం, వారి విధానము నిర్వహించుకొనటకై వారి కిష్టంవచ్చిన న్యాయమూర్తులను నియమించుకొనిన, ప్రభుత్వముయొక్కగాని రాజ్యముయొక్కగాని స్వభావం యెట్లుండగలదనుభావం ప్రతివారిని బాధించుచున్నది. లెజిస్లేటివు కౌన్సిల్ హాలులో మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను గురించి యీ ప్రకారము మాచ్చటించుట న్యాయము కమము కాదని యీ మంత్రిగారు యెక్కడైనను తెలుసుకొనవలసి యున్నది. శాసనబద్ధ ప్రభుత్వమున్నూ, న్యాయశాఖల యొక్క స్వతంత్రతయున్నూ, న్యాయమూర్తుల గౌరవమున్నూ, ప్రజాస్వాతంత్ర్యమున్నూ కాపాడ దలచుకొన్నచో "యిప్పుడైనను మీరు తగురీతిని ప్రవర్తించుదురని నమ్ముచున్నాను."

జీవిత సంగ్రహం

శ్రీస్వాతితిరుణాల్ తిరువనంత పురం మహారాజావారు

తిరువాన్కూరు సంస్థానము: శ్రీభారత ఖండమున, దక్షిణాగ్రము యొక్క పశ్చిమ భాగమున మలయపర్వతశ్రేణులకు, అరేబియ సముద్రమునకు, మధ్యనుండు కేరళభూభాగము, ఈ సంస్థానము.

సర్వసస్య శ్యామల శోభితమైన దేశము, మిట్టపల్లములతో వర్షాధిక్యము కలది. [illegible] సొగసైన జలప్రపాతములు [illegible].

ప్రజలు చాలను [illegible] ప్రత్యేకములు, స్వక్షేత్ర [illegible] గృహములలో విడివిడిగ నివసింతురు. కావున యీ కేరళ [illegible] పట్టణములు తక్కువ. తిరువనంతపురము ముఖ్యపట్టణము. అఖిలభారత ప్రఖ్యాతి గల శ్రీ పద్మనాభస్వామి ఆలయము [illegible] సేవింతురు.

భాష, నాగరికత, వస్త్రధారణ [illegible] ప్రత్యేకములు. ప్రజలు కేరళీయులు. ప్రాచీనకాలమునుండియు యీ సాగరతీర రాష్ట్రము ప్రత్యేక సాంప్రదాయముల కలిగి, కేరళప్రజల స్వచ్ఛంద అభివృద్ధికి [illegible] శ్రీ వంశాన క్రమము గా వచ్చెను.



కనిన రెండునెలల తర్వాత శ్రీమహారాణీ లక్ష్మీబాయమ్మ వారు స్వర్గస్తులైరి. 5 సం॥ ములైనను [illegible], దక్షతతో, [illegible] ప్రభువుగారి మరణము [illegible] ప్రజలెల్ల [illegible].

[illegible] పిన తల్లిగారైన గౌరీపార్వతీబాయివారి [illegible].

[illegible] బిడ్డకు ప్రథమగురువులు [illegible] కరపబడెను.

1819 లో 25వ [illegible] కళ్యాణముయొక్క [illegible] ఆంగ్లాధికారులు, దేశీయపండితులు కూడ, [illegible] యీ రాకుమారుల విద్యా వివేకములను మెచ్చుకొనిరి.

[illegible] కవనమునందును, సంగీతమునందును, యువరాజా రాకుమారులు వారికిని, వీరి సోదరులు [illegible] వారికిని, విజ్ఞానము [illegible] వృద్ధిగాంచుచుండెను [illegible] పార్వతీబాయిగారు యీ కాలమున, రాజ్యపరిపాలనను [illegible].

1829 ఏప్రిల్ 21 తేదీన [illegible] మహారాజా స్వాతి తిరునాల్ తిరువనంతపురము [illegible] కర్నల్ [illegible] ప్రతినిధి [illegible] దివాను.

[illegible] శ్రీమహారాజావారి [illegible] మహారాజావారి [illegible] [illegible] గవర్నరు, [illegible]

[illegible]

1815 సం॥ మున [illegible]

[illegible]

1. [illegible]
2. [illegible]

1. [illegible]

1. శ్రీ [illegible]

2. [illegible]

[illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.